



# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

గురువారం 15 జనవరి 2026 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8




# మళ్లీ.. లొల్లి!

## రాష్ట్రంలో జిల్లాలు, మండలాల పునర్వ్యవస్థీకరణకు సర్కారు నిర్ణయం

### ప్రధానంగా స్థానికత అంశంలో మరింత గందరగోళం నెలకొనే పరిస్థితి

- ప్రస్తుత స్థితిలో మార్పు చేస్తే పలు విషయాల్లో ప్రభావం పడే అవకాశం
- మారనున్న స్థానికత ఆధారంగా ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగుల కేటాయింపులు
- పదేళ్లయినా ఇప్పటికీ కొలిక్కిరాని ఉద్యోగుల కేటాయింపు సమస్యలు
- పునర్వ్యవస్థీకరణతో మరింత అయోమయానికి దారితీసే అవకాశం
- ఇప్పుడున్న మల్టీజోన్లు, జోన్లలోనూ మార్పులు అనివార్యం
- పునర్వ్యవస్థీకరణ చేస్తే రాష్ట్రపతి ఆమోదం తప్పనిసరి

హైదరాబాద్

రాష్ట్రంలో జిల్లాలు, మండలాల పునర్వ్యవస్థీకరణ అంశం ఇప్పుడు అన్నివర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. జిల్లాలు, మండలాల పునర్వ్యవస్థీకరణపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించడమే దీనికి కారణం. ఉద్యోగాల సాధన కోసం కసరత్తు చేస్తున్న నిరుద్యోగులతోపాటు ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నవారు, స్థానిక రాజకీయ నాయకులు, విద్యార్థులు... ఇలా అన్ని వర్గాల్లో దీనిపై చర్చ జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏవిధంగా ఉంటుందనే సందేహం కొందరిలో ఉంటే... ఈ తంతు ఎలాంటి సమస్యలకు దారితీస్తుందోననే ఆందోళన మరికొందరిలో వ్యక్తమవుతోంది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన రెండేళ్లలో రాష్ట్రంలోని 10 జిల్లాలను అప్పటి ప్రభుత్వం 33 జిల్లాలకు పెంచింది. తొలుత 31 జిల్లాలుగా ఏర్పాటు చేసిన అనంతరం మరో రెండు జిల్లాలను కలిపి జిల్లాల సంఖ్యను - మిగతా2లో



## గ్లోబల్ ఫెస్టివల్

# పొంగల్

- ప్రధాని మోదీ గోపూజ..
- ప్రాచీన నాగరికతను ప్రతిబింబించే గొప్ప పండుగ
- ప్రకృతిని కాపాడుకోవాలన్న సందేశం ఇస్తోంది
- ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి
- ఢిల్లీలో కేంద్ర మంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు
- గోపూజ చేసి, పొంగలి వండిన ప్రధానమంత్రి

5



# దాడులకు అమెరికా రెడీ!

- ఖతార్ సైనికస్థావరం నుంచి బయల్దేరిన సైనికులు
- ఇరాన్‌లో మరింత ఉధృతమైన నిరసనలు
- 2,571కు పెరిగిన మరణాలు
- ఆందోళనకారులపై ఖమేనీ ప్రభుత్వం కాస్తయినా దయ చూపాలి
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సూచన

5

## బృహత్తర ప్రణాళిక దిశగా

# అడుగులు

- కాళేశ్వరం మూడో టీఎంసీ పనులు వినియోగించుకుందాం
- తుమ్మిడిహెట్టి-సుందిళ్ల అనుసంధానంతో బహుళ ప్రయోజనాలు
- హైదరాబాద్‌కు వాటర్‌గ్రిడ్.. మల్లన్నసాగర్‌లో నీటి నిల్వపై దృష్టి
- నీటిపారుదల శాఖకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం



హైదరాబాద్

కాళేశ్వరం ఎత్తిపోతల్లో భాగంగా మూడో టీఎంసీ కోసం చేపట్టిన పనులను వినియోగించుకోవడంపై ప్రభుత్వం దృష్టిసారించింది. గోదావరి నుంచి మేడిగడ్డ ద్వారా మిడ్‌మానేరు వరకు మొదట రోజుకు రెండు టీఎంసీల నీటిని తరలించేలా గత ప్రభుత్వం నిర్మాణాలు చేసింది. తదుపరి మరో టీఎంసీ కూడా తరలించేలా పనులు చేపట్టింది. మూడో టీఎంసీకి దాదాపు రూ.34 వేల కోట్ల అంచనాలతో నిర్మాణాలు చేపట్టగా.. సుమారు రూ.18,000 కోట్ల పనులు పూర్తయ్యాయి. ప్రాణహిత-చేవెళ్ల ఎత్తిపోతల పథకంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పనులను.. - మిగతా2లో



## భారత్‌ను ఆశ్రయిస్తున్న

# ఇరాన్!

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి బెదిరింపులు.. వెరసి ఇరాన్ ప్రభుత్వం కకలావికలం అవుతోంది.
- ట్రంప్‌ను ఎదుర్కొనేందుకు భారతే అండగా ఉంటుందని ఇరాన్ అధినాయకత్వం భావిస్తోంది
- ఈ క్రమంలో ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చి తాజాగా భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌కు ఫోన్






సంక్రాంతి పండుగ సందర్భంగా పత్రిక కార్యాలయానికి నేడు (గురువారం) సెలవు. కావున రేపు (శుక్రవారం) పత్రిక వెలువడదు.. తిరిగి పునర్దర్శనం శనివారం.

## తహసీల్దార్లలో

# వణుకు!

- ఆ ఐదు జిల్లాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బందిలో ఆందోళన
- చలాన్ల అక్రమాల్లో తాఖీదులొస్తాయేమోనని టెన్షన్
- విచారణ కమిటీలో ఏసీబీ ఉండడంతో ఆందోళన
- గతంలో, ఇప్పుడు లావాదేవీల్లో ఎక్కడైనా తేడాలు వచ్చాయా అనే సమాచారం సేకరణ



హైదరాబాద్


వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల కేసు పలుజిల్లాల తహసీల్దార్లను వణికిస్తోంది. తమకు నోటీసులు వస్తాయేమోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా 2021 2025 మధ్య కాలంలో జనగామ, యాదాద్రి, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో పని చేసిన తహసీల్దార్లు, కార్యాలయ సిబ్బందిలో టెన్షన్ నెలకొంది. ఈ కేసును విచారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీలో ఏసీబీ అధికారులు కూడా ఉన్న నేపథ్యంలో.. తమకు నోటీసులు తప్పవనే భావనలో తహసీల్దార్లు ఉన్నారనే చర్చ రెవెన్యూ వర్గాల్లో జరుగుతోంది. ఈ కేసు విచారణలో భాగంగా రిజిస్ట్రేషన్ లావాదేవీలు నిర్వహించిన అనేకమంది రైతులకు ఇప్పటికే రెవెన్యూ శాఖ నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆర్థిక పరమైన లావాదేవీల్లో అక్రమాలు జరగడం, పోలీసులు - మిగతా2లో

# ఘనంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ధనుర్మాస

# ఉత్సవంలోశ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయం లో గోదా దేవీ కళ్యాణం








**అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు**
**దేశంలోని ప్రజలు అందరు సుఖ సంతోషంగా ఉండాలని పూజలు**

**కామారెడ్డి, జనవరి14అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి** కామారెడ్డి పట్టణములోని చుక్కాపూర్ లో గల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా ఆలయంలో మహిళలచే కూడరై నోము ను నోముకున్నారు తదుపరి విచ్చేసినటువంటి 28 మంది మహిళలచే స్వామి వారికి కళ్యాణం ఇష్టమైన ప్రసాదంని ప్రత్యేకము గాతయారు చేసి 3024 గంగా లంలలో స్వామివారికి నివేదన చేశారు తదుపరి భక్తుడు వారి స్వామివారి కి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు మెల తాళాల మద్య తీసుకువచ్చి గోదా కళ్యాణాన్నీ ఘనంగా నిర్వహించారు ఈ కూడారై విశిష్టత గురించి ఆలయ అర్చకులు లక్ష్మి నర్సింహాస్వామి ఉపాసకులు చార్యులు వివరిస్తూ ఈ ధనుర్మాసంలో అత్యంత ముఖ్యమైన మరియు విశిష్టమైన వేడుక కూడారై ఇది ముఖ్యంగా వైష్ణవ సంప్రదాయంలో అందులోను గోదాదేవి (అండాళ్) రచించిన తిరుప్పావై పాశురానికి సంబంధించిన వేడుక ధనుర్మాసంలో కూడారై వల్లువర్ ఉత్సవంగా జరుపుకుంటారు. కూడారై అంటే ఏమిటి అంటే తిరుప్పావై వ్రతంలో పాశురం కూడారై ఎల్లుంశీర్ గోవిందాతో ప్రారంభమవుతుంది రెండవది ఉత్సవ నేపథ్యం గోదాదేవి ధనుర్మాస వ్రతం ఆచరిస్తున్నప్పుడు ఈ నెలరోజుల పాటు కఠిన నియమాలను పాటిస్తూ నెయ్యి పాలు తీసుకోకుండా స్వామి తో ఉపవాసం చేస్తూ ఉండటం ప్రత్యేకత స్వామిని ప్రసన్నం చేసుకున్న తర్వాత వ్రత సందర్భంగా భగవంతుడికి అత్యంత ప్రీతికరమైన అక్కారవడిశల్( నెయ్యి నిండిన పాయసం) నివేదిస్తుంది అదే ఈ నిర్వహిస్తారు అలాగే ప్రసాద విశిష్టత ను వివరిస్తూ (అక్కారవడిశల్) ఈ భగవంతుడికి సమర్పించే ప్రసాదం చాలా ప్రత్యేకత సంతరించుకుంటుంది ఇందులో బియ్యం పాలు బెల్లం మరియు అధిక మొత్తంలో నెయ్య పోసి ఈ పాయసాన్ని చేస్తారు. పాశురంలో చెప్పినట్టుగా ముళంగై వళివార వార్కం నెయ్ అంటే పాయసం తింటే నెయ్యి మోచేతి వరకు కారాలి అంతగా వెయ్యాలని అని అర్థం. గోదాదేవి శ్రీ రంగనాథుని తనను వివాహం చేసుకుంటే, అలగళ్ కోవిల్ లోని సుందర బాహు పెరుమాళ్ కి 108గంగాళాలు నిండగా పాయసం,వెన్న సమర్పిస్తానని మొక్కుకుంటుంది. గోదాదేవిని రంగనాథుడు శ్రీ వ్రతం ఆఖరి రోజును ( భోగి రోజున) వివాహం చేసుకుని తనలో ఐక్యం చేసుకోవడంతో గోదాదేవి అమ్మవారు స్వామివారికి మొక్కు సుందర బాహు పెరుమాళ్ కు చెల్లించుకోకు పోవడంతో గోదాదేవి తరుపున స్వామివారికి మొక్కు చెల్లిస్తారు. ఈ మొక్కును తీర్చడం వల్ల ఆండాళ్ కు పేరు వచ్చింది ఆధ్యాత్మిక అంతరార్థం ఐక్యత కూడారై అంటే కలవడం అని కూడా అర్థం భక్తులందరూ కలిసి భగవంతుని కూల్చే సమయం ఇది అని చెప్పబడుతుంది. భగవంతుడి అనుగ్రహం పొందిన తర్వాత భక్తుల పొందే ఆనందానికి ఈ పాయసం ఒక ప్రతీక. కఠినమైన నియమాల తర్వాత భగవంతుని చేరుకోవడం వల్ల కలిగే మాధుర్యాన్ని ఇది సూచిస్తుంది. ఈ రోజున ప్రత్యేక అలంకారం చేస్తారు ఈ రోజున దేవాలయాల్లో స్వామివారికి విశేషమైన అలంకరణ చేసి భక్తులకు పెద్ద ఎత్తున ప్రసాద వితరణ చేస్తారు ధనుర్మాసం ముగింపు తీసుకుంటున్న తరుణంలో వచ్చే ఈ కుడారైఉత్సవం భక్తి మరియు శరణాగతి వల్ల లభించే తీయని ఫలితాన్ని మనకు గుర్తు చేస్తుంది..

## విద్యార్థి నేతృత్వ సదస్సు విజయవంతం

**విద్యోదయ విద్యాసంస్థల**



**కామారెడ్డి, డిసెంబర్ 13, అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి** కామారెడ్డి పట్టణంలోని మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామం లో నిర్వహించిన స్టూడెంట్ ల కార్యక్రమం విజయవంతంగా జరిగిందని . జ్యోతిప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి ,వరి నాటు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ ప్రాజెక్ట్ ల ప్రదర్శనలను నిర్వహించారు. ఈ సందర్భంగా , విద్యార్థిని విద్యార్థుల ప్రాజెక్ట ప్రదర్శన ఎస్.ఎల్.సి. (విద్యార్థి నేతృత్వ సదస్సు) అంటే విద్యార్థులు తమ చదువుతోపాటు, శాస్త్ర, సాంకేతిక, విజ్ఞాన పురోగతిని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు స్వయంగా వివరించే కార్యక్రమం అని అన్నారు. ఇందులో విద్యార్థులు తమ అభ్యాసానికి బాధ్యత వహించి, తమ పనిని ప్రదర్శిస్తూ, ప్రజ్ఞాపాటవాలను పెంచుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు మా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఎప్పుడు ముందుండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో లక్కీ అనే అమ్మాయి వాళ్ళ అక్కతో వరి నాటు బాగా వుంది అని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ప్రముఖులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు .

## భోగి పండుగ శుభాకాంక్షలు కాలే అనిత రమేష్ ఉప సర్పంచ్




**అక్షర్ రేఖ ప్రతినిధి యాచారం జనవరి 14 2026** భోగి పర్వదినం సందర్భంగా పాత బాధలు. కష్టాలు భోగి మంటల్లో కాలిపోవాలని కొత్త ఆశలు కొత్త ఆలోచనలు కొత్తపెల్లి గ్రామ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు శాంతి సమవ వృద్ధి నింపాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను ఈ భోగి పండుగ ప్రతి రైతుకు మంచి పంట ప్రతి కుటుంబానికి ఆనందం హ్యాపీ మీ కాలే అనిత రమేష్ కొత్త పెల్లి గ్రామ ఉపసర్పంచ్

## నియోజవర్గాన్ని ఒకే పోలీస్ కమిషన్ రేట్ పరిధిలోకి తేవాలి జిల్లా పార్టీ అధ్యక్షులు మంచి రెడ్డి కిషన్ రెడ్డి



**అక్షర్ రేఖ ప్రతినిధి యాచారం జనవరి 14 2026** ముఖ్యమంత్రి. డీజీపీకి నివేదించిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని పోలీస్ స్టేషన్లను ఒకే పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పార్టీ అధ్యక్షులు. మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రభుత్వానికి నివేదించారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. డీజీపీ బత్తుల సివిధర్ రెడ్డి గార్లకు లేఖ రాశారు. ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ ను మేడిపల్లి లేదా కొరిమిద్ద గ్రామాల్లో ఏర్పాటు చేయాలి. దీనిని మహేశ్వరం ఏసిపి పరిధిలోకి మార్చకుండా ఇబ్రహీంపట్నం ఏసిపి పరిధిలోనే కొనసాగించాలి. 2. అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ను వనస్థలిపురం ఏసీబీ పరిధి నుండి మినహాయించి ఇబ్రహీంపట్నం ఏసిపి పరిధిలోకి తేవాలి. 3. ఆదిభట్ల పోలీస్స్టేషన్లో హైదరాబాద్ కమిషనరేట్ లో చేర్చడం సరికాదు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోనే కొనసాగించాలి. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయాన్ని కురిమిత మేడిపల్లి పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు

# పెన్షనర్ల అసోసియేషన్ భవనం ఏర్పాటుకు కృషి

**పెన్షనర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈ.వెంకట్రామయ్య సెట్టి**



**జోగులాంబ గద్వాల, జనవరి 14(అక్షర రేఖ) :** జోగులాంబ గద్వాల జిల్లా పెన్షనర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఇల్లూరి వెంకట్రామయ్య శెట్టిని మంగళవారం అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. పెన్షనర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వెంకట్రామయ్య శెట్టి పట్టుదల, కృషి, సమయస్ఫూర్తితో,తన ప్రతిభా పాటవాలు, అంకితభావంతో పనిచేస్తూ సమాజంలో గుర్తింపు తెచ్చుకున్నారని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైనందుకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ఆయనకు ఘనంగా ఆత్మీయ సన్మానం నిర్వహించారు.అలంపూర్ నియోజకవర్గం కేంద్రంలో పెన్షనర్ల కోసం అసోసియేషన్ భవనం ఉంటే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అసోసియేషన్ భవన నిర్మాణం కోసం కృషి చేయాలని పలువు పెన్షనర్ల సంఘం సభ్యులు కోరారు. ఈ సందర్భంగా వెంకట్రామయ్య శెట్టి మాట్లాడుతూ... ప్రజా నాయకులు, అధికారులు, ఉద్యోగులు, శ్రేయోభిలాషుల సహాయ సహకారాలతో అసోసియేషన్ భవనం ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అలంపూర్ మండలం పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు పింఢి కృష్ణమూర్తి, అసోసియేట్ అధ్యక్షులు మద్దిలేటి, ఉపాధ్యక్షులు కేశవాచారి,వెంకటస్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శి సలీం, ప్రచార కార్యదర్శి జమ్మన్న, సహాయ కార్యదర్శి నిర్మలమ్మ, డిసి సభ్యులు రాయప్పగారి శ్రీనివాసులు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చిలుకూరి రమేష్ గుప్తా, ఉపాధ్యక్షులు వేముల కృష్ణమూర్తి,పెన్షనర్స్ యూనియన్ సభ్యులు, సలహాదారులు, జేఏసీ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కు వినతి



**జోగులాంబ గద్వాల, జనవరి 14 (అక్షర రేఖ) :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరు మున్సిపాలిటీ పరిధిలోని కోర్టు ముందు ఉన్న స్థలానికి ప్రహరీ గోడ నిర్మించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ కు బుధవారం వినతిపత్రం అందజేశారు. గంజ్-ఎ-షాహిదాన్ ఖబ్రస్థాన్ స్థలంకు ప్రహరీ గోడ మంజూరు కొరకు మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎ.సంపత్ కుమార్ సూచన మేరకు ఖబ్రస్థాన్ స్థలం అన్యక్రాంతమునకు గురికాకుండా ప్రభుత్వ నిధులు మంజూరు చేయించి ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. ఈ విషయంపై మహబూబ్ నగర్ లోని తన నివాసంలో ఉన్న తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కొత్వాల్ ను టిఎసి మెంబర్ మహమ్మద్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో అలంపూరు ముస్లిం కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో ర్యాలంపాడు సర్పంచ్ మహమ్మద్ రఫీ, హారూన్ రషీద్, మహమ్మద్ జావీద్ ఉన్నారు.

# సంక్రాంతిని ప్రశాంతంగా జరుపుకోవాలి

**:ఎస్పీ రాజేష్ చంద్ర**
**సంక్రాంతి పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం భోగి సంబరాలు నిర్వహించారు.**



**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి 14** కామారెడ్డి జిల్లా లో సంక్రాంతి పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం భోగి సంబరాలు నిర్వహించారు. ఎస్పీ రాజేష్ చంద్ర కుటుంబ సభ్యులతో పాటు జిల్లా పోలీసులు సంబరాల్లో పాల్గొన్నారు. ఎస్పీ ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్.. ఎస్పీ కార్యాలయంలో పోలీస్‌బాస్ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో కైట్ ఫ్లయింగ్ ఫెస్టివల్ నిర్వహించారు. భోగి మంటను వెలిగించి ప్రజలకు, పోలీస్ సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మైదానంలో ఏర్పాటు చేసిన పతంగుల పండుగలో అడిషనల్ ఎస్పీ, కామారెడ్డి ఏఎస్పీ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. అందరూ కలిసి రంగురంగుల పతంగులను ఎగురవేస్తూ ఆనందోత్సాహాల మధ్య సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

## వార్డ్ మెంబర్ కు ఘనంగా సన్మానం చేసిన రాయికల్ మండల్ పద్మశాలి సంఘం




**రాయికల్ మండలం, అల్లిపూర్ గ్రామం అక్షర రేఖ న్యూస్ జనవరి14. మానేరు** సురేష్ అల్లిపూర్ గ్రామానికి చెందిన అనుమల్ల రాజ్ కుమార్ ఇటీవల వార్డ్ మెంబర్ గా గెలుపొందిన సందర్భంగా రాయికల్ మండల పద్మశాలి కార్యవర్గం వార్డ్ మెంబర్ స్వగృహానికి వెళ్లి ఘనంగా సన్మానించి మొక్కను బహుమతిగా ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయికల్ మండలం పద్మశాలి అధ్యక్షులు గాజంగి అశోక్, ప్రధాన కార్యదర్శి పారిపెల్లి నారాయణ, ప్రచార కార్యదర్శి శ్రీపతి లక్ష్మీనారాయణ, సహాయ ప్రచార కార్యదర్శి కడకుంట్ల మనోహర్, అల్లీపూర్ పద్మశాలి ఉపాధ్యక్షులు పోతుసత్యం, కోశాధికారి పొట్టవత్తిని నాగభూషణం, సంయుక్త కార్యదర్శి అనుమల్ల మల్లేశం, కార్యవర్గ సభ్యులు సిరిపురం రాజ్ కుమార్, పద్మశాలి యువజన సంఘం కోశాధికారి నామని లక్ష్మీ నరసయ్య, బొమ్మ కంటి రాజేశం, గాజంగి ఆనందం, పద్మశాలి కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు

## గణేష్ రచించిన నవమాసాల పుస్తకం



**జగిత్యాల్ జిల్లా అక్షర రేఖ న్యూస్ జనవరి 14. మానేరు సురేష్** జగిత్యాల పట్టణానికి చెందిన కవి గణేష్ రచించిన నవమాసాలు నవల పుస్తకాన్ని వారి స్వగృహం లో వారి తల్లి లక్ష్మి చేతుల మీదుగా ఈ పుస్తకాన్ని ఆవిష్కరణ చేయటం జరిగింది. కవి గణేష్ మాట్లాడుతూ తల్లి తండ్రులు చేసిన త్యాగాలు గుర్తు చేసుకోవాలి, వీరు మన జీవితాలకి పునాదులు వేసిన వారు, తల్లితండ్రులు దివి నుండి దిగి వచ్చిన పార్వతి పరమేశ్వరులు అని అన్నారు ఈ కార్యక్రమంలో కిషన్, మరియు కవులు, కవయిత్రులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల చుక్కాపూర్ గ్రామం లో





**గోదా. దేవి కళ్యాణం**

**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి 14** మాచారెడ్డి మండల చుక్కాపూర్ లో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చుక్కాపూర్ నందు ధనుర్మాసంలో చివరిరోజైనా ఈరోజు భోగి పండుగ సందర్భంగా శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు ఇతర గ్రామాలలో నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు కళ్యాణోత్సవంలో భాగంగా మొదట విశ్వక్సేనారాధన పుణ్యాహవాచనము రక్షాబంధనము యజ్ఞోపవీత ధారణ పాదప్రక్షాళన కన్యాదానం సుముహూర్తం మాంగల్య ధారణ మొదలగు కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడిన వి అనంతరం మహిళలు ఓడిబియాలు పోసి మంగళహారతులతో శ్రీ స్వామి వారిని కొలిచారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి ఈవో ప్రభు రామచంద్రం డైరెక్టర్లు లక్ష్మీరాజం రాజారెడ్డి ఆలయ అర్చకులు సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది

## 600 వీధి కుక్కల హతం.. ఐదుగురు సర్పంచులపై కేసు



**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి 14** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం లో రాష్ట్రవ్యాప్తంగా వీధి కుక్కల అంశం సుప్రీంకోర్టులో కేసు కొనసాగుతోంది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు కుక్క కరిస్తే ప్రభుత్వం పరిహారం చెల్లించాలంటూ తీర్పునిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా వీధి కుక్కల అంశం సుప్రీంకోర్టులో కేసు కొనసాగుతోంది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు కుక్క కరిస్తే ప్రభుత్వం పరిహారం చెల్లించాలంటూ తీర్పునిచ్చింది. ఈ అంశం రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారిన క్రమంలో.. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 600 వీధి కుక్కలను చంపి పాతి పెట్టారంటూ ఐదుగురు సర్పంచులపై జంతు ప్రేమికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సదరు సర్పంచులపై పలు సెక్షన్ల కింద కేసులు కూడా నమోదయ్యాయి. ఈ అంశం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. మాచారెడ్డి మండలంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

# ఎన్ టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించిన

ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్.
జర్నలిస్టుల అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం బండ ధ్వజం.
సీనియర్ జర్నలిస్టుల అరెస్టు వెనుక భారీ కుట్ర.. తక్షణమే విడుదల చేయాలి, బండ డిమాండ్,
జర్నలిస్టులపై పోలీసుల అతి ఉత్సాహం..
ఇది ప్రజా ప్రభుత్వమా? ఫాసిస్టు ప్రభుత్వమా? బండ
నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేయడం వెనుక మతలబు ఏంటి.?
తెలంగాణ ఉద్యమకారులను టార్గెట్ చేయడం దుర్మార్గం.
41ఏ నోటీసులు ఎందుకు ఇవ్వలేదు?
పోలీసుల తీరుపై బండ నిప్పులు.
జర్నలిస్టుల అక్రమ కేసులపై సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోవాలి.
జర్నలిస్టులను విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు, బండ హెచ్చరిక.
దొంతు రమేష్, పరిపూర్ణ చారి, సుధీర్‌ల అరెస్ట్ వెనుక కుట్ర ఉంది. బండ
జర్నలిస్టుల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుంది.

**జమ్మికుంట, జనవరి 14, అక్షర రేఖ :** మీడియా రంగంలో దశాబ్దాల అనుభవం ఉన్న ముగ్గురు సీనియర్ జర్నలిస్టులను సిట్ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్. ఈ మేరకు బుధవారం ఆయన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కేంద్రం నుండి ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా అరెస్టులు చేయడం అప్రజాస్వామికమనీ ఆయన మండిపడ్డారు. ఒక మహిళా ఐఏఎస్ అధికారిపై వచ్చిన కథనంపై ఎలాంటి విచారణ జరపకుండా, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా జర్నలిస్టులు దొంతు రమేష్, పరిపూర్ణ చారి, సుధీర్‌లను అరెస్టు చేయడం వెనుక కుట్ర దాగి ఉందన్నారు. చట్ట ప్రకారం ఇవ్వాల్సిన 41ఏ నోటీసులను కూడా పోలీసులు విస్మరించారు. బాధ్యత యాజమాన్యానిదే మీడియాలో వచ్చే కథనాలకు సదరు సంస్థ ఎడిటర్, బోర్డు ఆఫ్ డైరెక్టర్లు, యాజమాన్యం బాధ్యత వహించాలి. కానీ, సంస్థలో పనిచేసే జర్నలిస్టులను, ఉద్యోగులను బాధ్యులను చేస్తూ అరెస్టులు చేయడం పోలీసుల అతి ఉత్సాహానికి నిదర్శనం. కుట్రపూరిత చర్యలు జర్నలిజంలో 30 ఏళ్లుగా పనిచేస్తున్న వారు, తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న వారిని టార్గెట్ చేయడం వెనుక కుట్ర దాగి ఉంది. ఇది సామాన్య జర్నలిస్టులను భయభ్రాంతులకు గురిచేసే చర్య. ముఖ్యమంత్రికి విన్నపం తమది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకోవాలి. పోలీసులు, అధికారులు అనుసరిస్తున్న ఏకపక్ష విధానంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలి. తక్షణ విడుదల దళితబహుజన వర్గాలకు చెందిన ఈ ముగ్గురు జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని తక్షణమే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. జర్నలిస్టుల హక్కులను కాపాడటంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు.



# గ్రామీణ కలను ప్రోత్సహించేందుకు ముగ్గుల పోటీలు..

## సర్పంచుల ఫోరం సుల్తానాబాద్ మండల సహాయ కార్యదర్శి ఉప్పు లక్ష్మి

**సుల్తానాబాద్ :** గ్రామీణ కళలను ప్రోత్సహించేందుకు ముగ్గుల పోటీలు దోహదపడతాయని మంచరామి సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల సహాయక కార్యదర్శి ఉప్పు లక్ష్మి అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని మంచరామి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం సర్పంచ్ ఉప్పు లక్ష్మి-తిరుపతి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. హరిదాసుల విన్యాసాలు పలువురిని అల్లరించాయి. న్యాయ నిర్ణయితలుగా లక్ష్మణ్, శారద వ్యవహరించారు. అనంతరం విజేతలకు సర్పంచ్ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. మొదటి, ద్వితీయ, మూడో బహుమతితో పాటు ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక మహిళకు ప్రోత్సాహ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎగుర్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అలాగే చిన్న పిల్లలకు కుర్చీల ఆటలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వీరి తో పాటు మహిళలకు కుర్చీల ఆటలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.



# అతలాకోతలం

ప్రమాదకరంగా అంతర్వేది సాగర సంగమం
గోదావరి వైపు పెరిగిన కోత
లైట్ హౌస్ వద్ద మలుపు అత్యంత ప్రమాదం

**సఖినేటిపల్లి:** సముద్రం అంటే అందరికీ ఎంతో ఇష్టం. ఆ తీరంలో సరదాగా గడపటానికి పిల్లలతో పాటు పెద్దలు కూడా ఇష్టపడతారు. ఏమాత్రం ఖాళీ సమయం దొరికినా సముద్ర తీర ప్రాంతాలకు వెళ్లడానికి ప్రయత్నిస్తారు. కానీ అదే సమయంలో తీరంలో ప్రమాదం పొంచి ఉంటుంది. ముఖ్యంగా అంతర్వేది సాగర సంగమం మృత్యుకుహరాన్ని తలపిస్తోంది. ఇక్కడ సముద్ర కెరటాల ప్రభావం కంటే శాంతంగా ఉండే గోదావరి లోతు మరింత ప్రమాదంగా మారింది. ఇటీవల ఈ మలుపును గుర్తించలేని ఓ యువకుడు తన వాహనంతో గోదావరిలో దిగబడి మృత్యువాత పడిన విషయం తెలిసిందే. అమావాస్య, పౌర్ణమి, ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో ఆటుపోట్లుకు అటు సాగరం, ఇటు గోదావరి గర్భంలో వస్తున్న మార్పులకు సంగమం వద్ద లోతు అంచనా వేయలేని పరిస్థితి నెలకొంది.



### కెరటాల ఉధృతి

రాజోలు దీవిలోని ఇతర సముద్ర తీర ప్రాంతాలకు భిన్నంగా అంతర్వేది వద్ద తీరం ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఇతర ప్రాంతాల్లో ప్రకృతి వైపరీత్యాల సమయంలో మాత్రమే సముద్రం అలజడిగా ఉంటుంది. కానీ అంతర్వేది వద్ద మాత్రం ప్రకృతి వైపరీత్యాలతో పాటు, అమావాస్య, పౌర్ణమి ఘడియలకు ఉధృతంగా కనిపిస్తుంది. ఈ కెరటాల ఉధృతికి సంగమం వద్ద గోదావరిపై కూడా తీవ్ర ప్రభావం చూపడంతో కోత పెరుగుతోంది.

### పొంచిఉన్న ప్రమాదం

అంతర్వేది సాగర సంగమం వద్ద భౌగోళికంగా ఏర్పడిన మలుపులో సముద్రం వైపు కెరటాల లోతు కంటే ప్రశాంతంగా ఉండే గోదావరి లోతు అత్యంత ప్రమాదకరంగా ఉంది. సంగమం వద్ద సముద్ర కెరటాల్లోకి ప్రమాదవశాత్తూ వెళ్లినా వెనక్కి రావచ్చు గానీ, గోదావరి ఒడ్డున ఒక్క అడుగువేస్తే చాలు ఇక ప్రాణాలు గాలిలో కలిసి పోయే ప్రమాదం పొంచి ఉందని మత్స్యకారులు తెలిపారు. ఇక్కడ అప్రమత్తంగా లేకపోతే అమాంతంగా సుమారు 8 అడుగుల లోతులోకి కూరుకుపోతామన్నారు. సముద్రంలో కంటే వశిష్ట గోదావరి అంచులో భారీగా చోటుచేసుకుంటున్న కోత ఎంతో ప్రమాదకరమని చెబుతున్నారు.

### టెట్రాపోడ్స్ ఏర్పాటు చేయాలి

సాగర సంగమం వద్ద తీర రక్షణ వలయంగా టెట్రాపోడ్స్ (నాలుగు కాళ్లు ఉన్నట్టుగా కనిపించే ప్రత్యేక దిమ్మలు) ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రధానంగా సముద్ర తీర ప్రాంతాల్లో రక్షణకు, కోత నివారణకు వీటిని ఏర్పాటు చేస్తుంటారు. తీరంలో అలల శక్తిని విచ్ఛిన్నం చేసి, అలల తీవ్రతను ఇవి తగ్గిస్తాయి. అలాగే అలలు నేరుగా తీరాన్ని తాకకుండా చేసి, తీర రక్షణ గోడలుగా పనిచేస్తాయి. వీటి ప్రత్యేక ఆకారం వల్ల ఒకదానిపై ఒకటి బలంగా నిలబడి చలనం చెందకుండా ఉంటాయి. తుపానులు, భారీ అలలు వచ్చినప్పుడు కూడా స్థిరంగా నిలబడతాయి. పోర్టులు, హార్బర్లు, లైట్‌హౌస్‌లు, తీర ప్రాంతాల రక్షణకు ఉపయోగపడతాయి. సాధారణంగా వీటిని కాంక్రీట్‌తో తయారు చేస్తారు. దీర్ఘకాలంగా మన్నికగా కూడా ఉంటాయి.

## యువత క్రీడల్లో రాణించాలి

ఎస్ఐ దూది మెట్ల నరేష్ యాదవ్



**రఘునాథపల్లి /అక్షర రేఖ) జనవరి14: జిల్లా ప్రతినిధి రాస మల్ల మల్లేష్** రఘునాథ్ పల్లి , ని వెల్ది గ్రామం లో వెల్ది కబడ్డీ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రఘునాథ్ పల్లి ఎస్ఐ నరేష్ కబడ్డీ కూతకు వెళ్లి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, "క్రీడలు యువతకు క్రమశిక్షణను, ఆత్మవిశ్వాసాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తాయని, గ్రామీణ యువత ఇలాంటి టోర్నమెంట్‌ల ద్వారా చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి మార్గంలో నడవాలని, క్రీడలే యువత భవిష్యత్తుకు పునాది" అని అన్నారు వెల్ది గ్రామం క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం గర్వకారణం అని అన్నారు అందరం గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు మొదటి బహుమతి రఘునాథ్ పల్లి గ్రామం రెండవ బహుమతి మండల గూడెం గ్రామం మూడవ బహుమతి కోమల్ల గ్రామం నాలుగవ బహుమతి వెల్ది గ్రామం ఆయా జట్లకు ట్రోఫీతో పాటు నగదు అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగిరెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ ఎడ్ల బాలరాజు వార్డు సభ్యులు జీడి కంటి నాగరాజు, కావటి చందు, ఎడ్ల అశోక్, యూత్ సభ్యులు, ఎడ్ల శ్రీనివాస్, జీడికంటి రాజు, సింగాపురం అఖిల్, చెరుకు చైతన్య, దేవర శేఖర్, చెరుకు వెంకటేష్, శివశంకర్, సీనియర్ స్పోర్ట్స్ మ్యాన్ మోదుగు శ్రీనివాస్,గ్రామ యువకులు మరియు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

:మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి.



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జనవరి 14(అక్షర రేఖా న్యూస్):** మెదక్ జిల్లా ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మదేవేందర్ రెడ్డి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో మకర సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలు నింపాలని కోరుకున్నారు. ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు నింపాలని, నూతన వెలుగులు, సరి కొత్త విజయాలు కలగాలని, ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండుగను ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలన్నారు.

## జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ 10వ . వార్డ్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జనవరి 14(అక్షర రేఖా న్యూస్):** పోలింగ్ కేంద్రాల్లాలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పదో వార్డు పోలింగ్ కేంద్రాలను బుధవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలను యుద్ధప్రాతిపదికన సిద్ధం చేయాలని . పోలింగ్ స్టేషన్ డిస్టెన్స్ తాగునీటి సౌకర్యం, ర్యాంపులు ఎండేలా చూసుకోవాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడింది మొదలుకొని.. ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా వ్యవహరించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గణేష్ నగర్ రెసిడెన్సి ఆధ్వర్యంలో భోగిమంటలు



**జగిత్యాల, జనవరి14, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల జిల్లా కేంద్రంలోని గణేష్ నగర్ లో గణేష్ నగర్ రెసిడెన్సి ఆధ్వర్యంలో స్థానిక దాసాంజనేయ స్వామి ఆలయం వద్ద భోగిమంటల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఇందులో కాలనీ సభ్యులు పాల్గొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కమటాల శ్రీనివాస్ మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ మోసాలకు విసిగి బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

**జైనూర్ :** అధికారంలోకి రాకముందు ఒకమాట, వచ్చిన తరువాత మరోమాటతో మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై విసిగి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం కాలేజీగూడాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం వివిధ గ్రామాలకు చెందిన పలువురు ఉపసర్పంచులతో పాటు మరో 70 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుతో ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. రావుజీగూడ ఉప సర్పంచ్ పెందూర్ గంగామణి, పవర్ గూడా ఉపసర్పంచ్ కరాడ్ లక్షింభాయి, వార్డు మెంబర్లు, నసు, ఇసాక్, జమీర్, దినేష్ బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మరుస్కోల సరస్వతి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్

# మళ్లీ.. జిల్లాల లొల్లి!

**-మొదటిపేజీ తరువాయి**

33కు పెంచింది. అలాగే, రెవెన్యూ డివిజన్లు 74కు పెరగగా, రెవెన్యూ మండలాల సంఖ్య 612కు చేరింది. ఆ తర్వాత ప్రభుత్వం 33 జిల్లాలను ఏడు జోన్లుగా, రెండు మల్టీజోన్లుగా వర్గీకరించింది. ఈమేరకు రాష్ట్రపతి ఆమోదంతో 2018 ఆగస్టు నుంచి నూతన జోనల్ విధానం అమల్లోకి వచ్చింది. దీంతో ప్రభుత్వ విభాగాల విభజన, ఉద్యోగుల కేటాయింపులు, స్థానికత నిర్ధారణ, ఉద్యోగ నియామకాలు... ఇలా పలురకాల అంశాల్లో పెద్దఎత్తున మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ ప్రక్రియ పూర్తయ్యేందుకు దాదాపు ఐదేళ్లు పట్టగా... ఉద్యోగుల కేటాయింపుల్లో సమస్యలు, స్థానికతకు సంబంధించిన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. ఈ తరుణంలో కొత్తగా జిల్లాల పునర్‌వ్యవస్థీకరణ, మండలాల హేతుబద్ధీకరణ అంశాలు తెరపైకి రావడం గమనార్హం.

**మార్పుచేర్పులు చేసినా...**

జిల్లాలు, మండలాల రేషనలైజేషన్ అంశంపై ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 'రాష్ట్రంలో జిల్లాల సంఖ్య పెంపు లేదా తగ్గింపు అని అనను'అని పేర్కొన్నారు. సంఖ్యాపరంగా మార్పు ఉండదని చెప్పినప్పటికీ.. జనాభా ప్రాతిపదికన జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలను హేతుబద్ధీకరిస్తామని స్పష్టంచేశారు. దీంతో జిల్లాలు, మండలాల సరిహద్దుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం కనిపిస్తోంది. సీఎం ప్రకటన ఆచరణలోకి వస్తే ముందుగా తెరపైకి వచ్చేది స్థానికత అంశమే. ఇది కేవలం ఉద్యోగులకు సంబంధించినదే కాదు. నిరుద్యోగులు, విద్యార్థులు ఇలా అందరికీ సంబంధించింది.

ఈ నిర్ణయంతో పాలన పరంగా మార్పులు చోటుచేసుకోవడంతోపాటు ఉద్యోగుల కేటాయింపులు, కొత్తగా ఉద్యోగ నియామకాలకు సంబంధించిన జోనల్, మల్టీజోనల్ పరిధుల్లో మార్పులు అనివార్యమవుతాయి. దీనికి రాష్ట్రపతి ఆమోదం తప్పనిసరి అవుతుంది. నిరుద్యోగులతోపాటు విద్యార్థులు చదువుతున్న విద్యాసంస్థల ప్రాంతాల వారీగా స్థానికత ఖరారు చేయాలి. ఈ స్థానికతే తదుపరి చదువులకు, ఉద్యోగాలకు అవసరమవుతుంది. స్థూలంగా చూస్తే ఏమాత్రం మార్పులు చేసినా అది అన్ని విభాగాల్లోనూ ప్రభావం చూపుతుందని సీనియర్ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

**ఎడతెగని పంచాయితీ...**

రాష్ట్రంలో నూతన జోనల్ విధానం అమల్లోకి రాకముందు కేవలం రెండు జోన్లు మాత్రమే ఉండేవి. కానీ కొత్త జిల్లాల ఏర్పాటుతో జోన్ల సంఖ్య 7కు పెరగగా... కొత్తగా మల్టీజోన్లను ఏర్పాటు చేశారు. జోన్ల సంఖ్య పెంపుతో విద్యార్థులు, ఉద్యోగుల స్థానికతలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. నూతన జోనల్ విధానం అమలులో భాగంగా ఉద్యోగ కేటాయింపులకు సంబంధించి ప్రభుత్వం జీఓ 317 జారీ చేసింది. స్థానికతకు ప్రాధాన్యత ఇవ్వడం కంటే సీనియార్టీని ముందు వరుసలోకి తీసుకోవడంతో మెజార్టీ ఉద్యోగులు జిల్లాలు మారిపోయారు. దాదాపు 30 శాతం మంది సొంత ప్రాంతాలకు కాకుండా ఇతర ప్రాంతాలకు కేటాయించబడ్డారు. ప్రధానంగా జిల్లా కేడర్ ఉద్యోగుల నుంచి పెద్దఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. పెద్ద సంఖ్యలో టీచర్లతోపాటు పోలీస్ కానిస్టేబుల్స్ ఇప్పటికీ ఇబ్బంది పడుతూనే ఉన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జీఓ 317 ద్వారా నష్టపోయిన ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆన్‌లైన్‌లో ఆర్జీలను స్వీకరించింది. ఏకంగా 1.5 లక్షల మంది ఆర్జీలు పెట్టుకున్నారు. ప్రాధాన్యత క్రమంలో కొన్నింటిని పరిష్కరించినా... మరికొందరికి తాత్కాలిక పద్ధతిలో ఉపశమనం కలిగించేందుకు ప్రభుత్వం డెప్యూటేషన్ పద్ధతిని ఎంచుకుంది. కానీ ఈ ప్రక్రియ కూడా పూర్తికాలేదు. మరోవైపు ఉద్యోగ కేటాయింపులతో పట్టణ ప్రాంత జిల్లాల్లో ఖాళీలు లేకుండాపోగా... గ్రామీణ ప్రాంతాల్లో మాత్రమే ఖాళీలు ఏర్పడ్డాయి. దీంతో పట్టణ ప్రాంత అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు భారీగా తగ్గిపోవడంతో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టాలనుకుంటున్న పునర్‌వ్యవస్థీకరణ ప్రక్రియతో ఈ సమస్యలన్నీ పునరావృతమవుతాయని ఉద్యోగ సంఘాల నేతలు అభిప్రాయపడుతున్నారు.

# వీహిమాయత్‌సాగర్, మూసీల్లో పూడిక!


హైదరాబాద్



పూడిక చేరికతో హిమాయత్‌సాగర్, మూసీల సామర్థ్యం ఆందోళనకరస్థాయిలో తగ్గింది. కృష్ణా నదికి ఉపనదులైన ఈసీపై నిర్మించిన హిమాయత్‌సాగర్, మూసీపై నిర్మించిన మూసీ రిజర్వాయర్‌లో ఏటా వరదతో పాటు వచ్చి చేరుతున్న పూడిక రేటు నిల్వ సామర్థ్యాన్ని కబళిస్తోందని కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) పేర్కొంది. హిమాయత్‌సాగర్‌ను 1927లో నిర్మించారు. అదే ఏడాది నిర్వహించిన సర్వే ప్రకారం జలాశయం గరిష్ట నిల్వ సామర్థ్యం(ఎఫ్ఆర్ఎల్) 3.8 టీఎంసీలు కాగా, 2020–21 నాటికి 2.68 టీఎంసీలకు పడిపోయింది. 94 ఏళ్లలో నికరంగా 1.12 టీఎంసీల (29.47శాతం) నిల్వ సామర్థ్యాన్ని జలాశయం కోల్పోయింది. 1963లో మూసీ రిజర్వాయర్ నిర్మించారు. అదే ఏడాది నిర్వహించిన సర్వే ప్రకారం జలాశయం గరిష్ట నిల్వ సామర్థ్యం 4.83 టీఎంసీలు కాగా, 2024 నాటికి 4.09 టీఎంసీలకు పడిపోయింది. గత 62 ఏళ్లలో జలాశయం పూడికతో 0.74 టీఎంసీల నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయిందని పేర్కొంది. హిమాయత్ సాగర్ జలాశయంపై 2020–21 మధ్యకాలంలో శాటిలైట్ రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా, 2024లో మూసీ జలాశయంపై జాతీయ హైడ్రాలజీ ప్రాజెక్టు(ఎన్‌హెచ్‌పీ)లో భాగంగా హైడ్రోగ్రాఫిక్ సర్వే నివేదికల్లో ఈ విషయాన్ని సీడబ్ల్యూసీ వెల్లడించింది. పూడికను అడ్డుకోకపోతే 2084లో మూసీలో డెడ్‌స్టోరేజీ పూర్తిగా కనుమరుగు కానుందని హెచ్చరించింది. ఈ నివేదికలను సీడబ్ల్యూసీ నీటిపారుదల శాఖకు పంపించి పూడిక తొలగింపునకు చర్యలు తీసుకోవాలని కోరింది. శాటిలైట్ రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీ ఆధారంగా దేశ వ్యాప్తంగా ఉన్న జలాశయాల్లో పూడిక స్థితిగతులపై సీడబ్ల్యూసీ అధ్యయనాలు నిర్వహిస్తోంది. పూడికతో జలాశయాల నిల్వ సామర్థ్యంలో ఏటా కోతపడుతోంది. 1927 నుంచి 2020–21 మధ్యకాలంలో హిమాయత్ సాగర్ ఏటా సగటున 0.31 శాతం నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయినట్టు సీడబ్ల్యూసీ లెక్కతీసింది. ఇక మూసీ రిజర్వాయర్ 1963 నుంచి 2024 మధ్యకాలంలో ఏటా సగటున 0.25శాతం నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయింది.

# తెలంగాణ... ఎగుమతులకు ధీమా!

హైదరాబాద్




"ఐటీ, ఫార్మా, వ్యవసాయం, తయారీ రంగాల్లో గణనీయ వృద్ధిని నమోదు చేస్తూ ఎగుమతుల సన్నద్ధత సూచీ–2024లో తెలంగాణ దేశంలోనే ఎనిమిదో స్థానంలో (57.14% స్కోరు) నిలిచింది. ఆంధ్రప్రదేశ్ ఐదో స్థానంలో ఉంది.దేశవ్యాప్తంగా 68.01% స్కోరుతో మహారాష్ట్ర ప్రథమ స్థానంలో ఉంది" అని నీతి ఆయోగ్ వెల్లడించింది. రాష్ట్రాల ఎగుమతుల సన్నద్ధత సూచీ–2024 నివేదికను బుధవారం విడుదల చేసింది. "దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి చేరింది. అంతర్జాతీయంగా సవాళ్లు నెలకొన్నా ఎగుమతుల్లో ఈ రాష్ట్రం 22.9% వృద్ధి నమోదు చేసింది. 2023తో పోల్చితే 2024 నాటికి ఎగుమతుల విలువ రూ.95 వేల కోట్ల నుంచి రూ.1.17 లక్షల కోట్లకు చేరింది. దేశ బయలాజికల్స్, ఫార్మాలలో 35.2%, ఐటీ, సేవారంగ ఎగుమతుల్లో 10% తెలంగాణ నుంచే ఉన్నాయి" అని అభినందించింది. అదే సమయంలో.. 2030 నాటికి రూ.5.4 లక్షల కోట్ల ఎగుమతుల లక్ష్యాన్ని చేరుకునేందుకు వ్యూహాత్మకంగా ముందుకెళ్లాలని సూచించింది.

**నివేదికలో ముఖ్యాంశాలు..**

హైదరాబాద్‌లోని జీనోమ్‌వ్యాలీ, ఫార్మా, భారీ బల్క్‌డ్రగ్ పార్కులతో తెలంగాణ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మారింది.

హైదరాబాద్‌లో వెయ్యికి పైగా రక్షణ ఎంఎస్ఎంఈ సంస్థలు, 200కి పైగా ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ పరిశ్రమలున్నాయి. ఫ్రాన్స్ అవతల రఫేల్ ఎయిర్‌క్రాఫ్ట్ బాడీ అసెంబ్లింగ్ యూనిట్ ఇక్కడే ఉంది.

వరంగల్‌లోని కాకతీయ టెక్స్‌టైల్ పార్కు... వస్త్ర ఎగుమతులకు కీలకం.

రెండు ఎయిర్‌కార్గో టెర్మినల్స్, 838 టన్నుల కోల్డ్ స్టోరేజీలు, 169 పారిశ్రామిక జోన్లు, 4,926 కి.మీ జాతీయ రహదారులు అదనపు బలాలు.

**ఎన్నో బలహీనతలు...**

తెలంగాణలో పూర్తిస్థాయిలో వనరుల వినియోగానికి సంస్థాగత సవాళ్లు నెలకొన్నాయి. భూసేకరణలో అడ్డంకులు, ఆలస్యం, న్యాయసవాళ్లు, స్థానికుల నిరసనలతో ఫార్మాసిటీ లాంటి ప్రాజెక్టులు నెమ్మదించడంతోపాటు పెట్టుబడిదారుల్లో నమ్మకం సన్నగిల్లుతోంది. 600–700 కి.మీ దూరంలోని కృష్ణపట్నం, విశాఖపట్నం పోర్టులపై ఆధారపడటంతో రవాణా ఖర్చులు, రవాణా సమయం పెరుగుతున్నాయి. హైదరాబాద్ చుట్టూనే అభివృద్ధి కేంద్రీకృతం కావడంతో ప్రాంతీయ అసమానతలు ఏర్పడి సమ్మిళిత వృద్ధి లక్ష్యం నెరవేరడం లేదు.

**మరెన్నో అవకాశాలు**

2030 నాటికి ఈవీ క్లస్టర్లు, టెస్టింగ్ సదుపాయాలతో ఈవీ రంగంలో రూ.33,472 కోట్ల పెట్టుబడులతో దాదాపు 1.2 లక్షల మందికి ప్రత్యక్ష ఉపాధి లభించనుంది. ఆదిభట్ల సెజ్, హైదరాబాద్ ఏరోస్పేస్ పార్కులతో రక్షణరంగంలో 2024 ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు రాష్ట్ర ఎగుమతులు 3.61 బిలియన్ డాలర్లుగా నమోదవడం సానుకూల అంశం. తెలంగాణ జీసీసీల హబ్‌గా మారుతోంది. ఇక్కడున్న 355 జీసీసీలు మూడు లక్షల మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పిస్తున్నాయి. వ్యవసాయ ఉత్పత్తులు, మెగాఫుడ్ పార్కులు, అగ్రి ఎగుమతుల జోన్లు అదనపు బలం.

అమెరికాతో అనిశ్చితి... హెచ్చరిస్తున్న దక్షిణాసియా దేశాలు తెలంగాణ నుంచి ఎగుమతుల్లో 28% అమెరికాకే వెళ్తున్నాయి. ఇలా ఒకే దేశంపై ఎక్కువ ఆధారపడటంతో అక్కడ అకస్మాత్తుగా సుంకాలు పెరిగినా, రక్షణాత్మక విధానాలు అమలు చేసినా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడనుంది.

ఐటీ, సేవారంగాల స్థాయిలో వస్తు ఎగుమతులు అభివృద్ధి చెందలేదు.

బియ్యం, వస్త్రాలు, తేలికపాటి తయారీ వంటి రంగాల్లో వియత్నాం, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్ తదితర దక్షిణాసియా దేశాల నుంచి గట్టిపోటీ నెలకొంది.

## తహసీల్దార్లలో వణుకు!

**-మొదటిపేజీ తరువాయి**

నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పరిస్థితుల్లో మండల రెవెన్యూ అధికారుల్లో ఆందోళన కనిపిస్తోంది. గత రెండు, మూడు రోజులుగా జరుగుతున్న ఆడిట్‌లో భాగంగా.. తాము గతంలో పనిచేసిన కార్యాలయాల్లో జరిగిన లావాదేవీల్లో తేడాలేమైనా వచ్చాయా అనే కోణంలో తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది ఆరా తీస్తున్నారు. మరోవైపు ప్రస్తుతం తాము పనిచేస్తున్న చోట్ల తమకు తెలియకుండా జరిగిన ఏవైనా అక్రమాలు బయటకు వస్తాయోమేననే ఆందోళనా వ్యక్తమవుతోంది.

**పండుగ తర్వాత రంగంలోకి ఏసీబీ..?**

ఈ కేసుకు సంబంధించి సాంకేతిక, నేర పూరిత అక్రమాలకు సంబంధించిన ఆధారాలను రాబట్టడంలో ప్రభుత్వం నియమించిన కమిటీ నిమగ్నమైంది. అందులో భాగంగా క్షేత్రస్థాయిలో పోలీసుల విచారణ ఓవైపు, సాంకేతిక ఆధారాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ధరణి, భూభారతి లావాదేవీల ఆడిటింగ్ మరోవైపు జరుగుతున్నాయి. ఈ విచారణలు ఓ కొలిక్కి వచ్చిన తర్వాత లభించే సమాచారాన్ని బట్టి సంక్రాంతి పండుగ తర్వాత ఏసీబీ రంగంలోకి దిగుతుందని, అప్పుడు అసలు విచారణ ప్రారంభమవుతుందనే చర్చ ప్రభుత్వ వర్గాల్లో జరుగుతోంది.

**కలెక్టర్లకు నివేదికలు..**

సాంకేతిక ఆధారాల సమీకరణలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆడిటింగ్ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. సోమ, మంగళవారాల్లో జరిగిన ఈ ఆడిటింగ్‌లో తేడా వచ్చిన లావాదేవీలకు సంబంధించిన వివరాలను భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) కార్యాలయం నుంచి తహశీల్దార్లకు పంపారు. ఈ లావాదేవీల విషయంలో ఏం జరిగిందనే వివరాలు పంపాలని కోరగా, తహశీల్దార్లు ఆ మేరకు తమ జిల్లాల కలెక్టర్లకు సమాచారం పంపినట్టు తెలిసింది. కాగా కలెక్టర్లు ప్రతి లావాదేవీని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ప్రతి లావాదేవీ వారీగా వివరాలను ధ్రువీకరించుకుంటూ 90 శాతానికి పైగా లావాదేవీల వివరాలను తిరిగి సీసీఎల్ఏ కార్యాలయానికి పంపినట్టు సమాచారం. రెండు చలాన్లు, క్యాన్సిలేషన్ డీడ్‌ల విషయంలో అంతా సవ్యంగానే ఉందని, అక్కడక్కడా చిన్న చిన్న తేడాలు మినహా ప్రభుత్వ ఖజానా కొల్లగొట్టే స్థాయిలో ఈ రెండు లావాదేవీల్లో అక్రమాలు జరగలేదని తహశీల్దార్లు, కలెక్టర్ల ద్వారా సీసీఎల్ఏకు నివేదించినట్టు రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి.

## బృహత్తర ప్రణాళిక దిశగా అడుగులు

**-మొదటిపేజీ తరువాయి**

ప్రస్తుతం తిరిగి వినియోగంలోకి తేవాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా తుమ్మిడిహెట్టి నుంచి సుందిళ్లకు ఎత్తిపోయడానికి ప్రభుత్వం డీపీఆర్ రూపకల్పనకు ఉత్తర్వులు జారీచేసింది. అయితే సుందిళ్లకు వచ్చే ఈ జలాలను ఎల్లంపల్లి, మధ్యమానేరు ద్వారా మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లకు వేగంగా తరలించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఈ క్రమంలో గతంలో చేపట్టిన మూడో టీఎంసీ పనులను వినియోగంలోకి తేవాలని ఆలోచన చేస్తోంది. ఇప్పటికే చేసిన ఖర్చు ఎంత? పూర్తిస్థాయిలో పనులు అందుబాటులోకి రావాలంటే ఇంకా ఎంత ఖర్చు పెట్టాలి? అనే దానిపై పూర్తిస్థాయి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాజాగా నీటి పారుదల శాఖను ఆదేశించినట్లు తెలిసింది.

**రాజధాని అవసరాలు తీర్చేలా..**

హైదరాబాద్ నగరం విస్తరిస్తుండగా.. పారిశ్రామిక, తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం భవిష్యత్తు ప్రణాళికలు రచిస్తోంది. ఇప్పటికే మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లకు నీటిని తరలించేందుకు పనులు చేపడుతున్నారు. దీంతోపాటు హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉన్న మల్లన్నసాగర్‌లో పెద్దఎత్తున నీటి నిల్వకు అవకాశం ఉండడంతో దాన్ని ఎందుకు వినియోగించుకోవద్దనే ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. తుమ్మిడిహెట్టి నుంచి సుందిళ్లకు.. అక్కడి నుంచి మల్లన్నసాగర్‌కు నీటిని సరఫరా చేసి.. భవిష్యత్తు అవసరాలకు నీటి నిల్వలు ఉండేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని భావిస్తోంది. హైదరాబాద్ నగరానికి పవర్ గ్రిడ్ మాదిరి.. వాటర్ గ్రిడ్ ఒకటి ఉంటే బాగుంటుందని సీఎం సూచించినట్లు తెలిసింది. మూడో టీఎంసీ పనులు.. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ జలాశయాల్లో నీటినిల్వకు ఉన్న అవకాశాలు.. హైదరాబాద్‌కు ఆ నీటి తరలింపు.. వీటన్నింటిపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి.. నీటిపారుదలశాఖను ఆదేశించినట్లు సమాచారం. ఈ నెలాఖరులోగా వాటర్ గ్రిడ్‌కు సంబంధించి ప్రతిపాదనలతో రావాలని నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను సీఎం ఆదేశించినట్లు తెలిసింది.

**పునరుద్ధరణ సరిగా చేయకుంటే ప్రభుత్వానికి తలపోటు**

కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులు చక్కగా చేయకుంటే.. ప్రభుత్వానికి తలనొప్పి వచ్చే అవకాశాలు ఉంటాయని సీఎం అభిప్రాయపడినట్లు తెలిసింది. భారాస ప్రభుత్వంలో 2023లో కుంగుబాటు, ఇతర లోపాలతో బయటపడ్డ 3 బ్యారేజీలను జాగ్రత్తగా వినియోగంలోకి తేవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నట్లు సమాచారం. బ్యారేజీల పునరుద్ధరణకు ఆసక్తి వ్యక్తీకరణ పద్ధతి ద్వారా డిజైనర్ సంస్థను నీటిపారుదల శాఖ ఎంపిక చేస్తోంది. ఈ విషయంలో జాగ్రత్త వహించాలని, డిజైన్లను కేంద్ర జల సంఘానికి పంపించి.. పక్కాగా నిర్ధారించుకున్నాకే పనులు చేపట్టాలని సూచించినట్లు సమాచారం. లేదంటే లోపాల కారణంగా రాష్ట్ర ప్రభుత్వానికి మచ్చ వచ్చే అవకాశాలు ఉంటాయని హెచ్చరించినట్లు తెలిసింది.

## వయా విజయవాడ హైవే..

## 5 రోజులు.. 3 లక్షల వాహనాలు




చౌటుప్పల

హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై వరుసగా ఐదు రోజుల పాటు వాహనాల రద్దీ కొనసాగింది. శనివారం ఒక్కరోజే అత్యధికంగా 71,284 వాహనాలు వెళ్లాయి. శుక్రవారం 53 వేలు, ఆదివారం 62 వేలు, సోమవారం 56 వేలు, మంగళవారం 62 వేలు వెళ్లాయి. ఐదు రోజులు కలిపి పంతంగి టోల్‌ప్లాజా మీదుగా ఇరువైపులా 3.04 లక్షల వాహనాలు రాకపోకలు సాగించాయి. వీటిలో కేవలం విజయవాడ వైపే 2.04 లక్షల వాహనాలు వెళ్లాయి. బుధవారం రోజు వాహనాల రద్దీ సాధారణంగానే ఉంది. నిరుడు పండక్కి 3 రోజుల ముందు 2.07 లక్షల వాహనాలు రాకపోకలు సాగించాయి. ఈసారి కూడా భారీ స్థాయిలో వాహనాలు వెళ్తాయని పోలీసులు అంచనా వేశారు. కానీ ఈ మార్గంలో బ్లాక్‌స్పాట్ ప్రాంతాల్లో అండర్‌పాస్ వంతెనల నిర్మాణ పనుల మూలంగా వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకొని రాకపోకలు సాగించినట్లు పోలీసులు చెబుతున్నారు. గుంటూరు, మాచర్ల, అద్దంకి, ఒంగోలు, ప్రకాశం, నెల్లూరు వైపు వెళ్లే ప్రయాణికులు నాగర్జునసాగర్ హైవే మీదుగా.. ఖమ్మం, విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులు భువనగిరి మార్గంలో చిట్యాల మీదుగా రాకపోకలు సాగించారు.

# భక్తిశ్రద్ధలతో మకర జ్యోతి వేడుకలు





కోట, మహానగర్

మండల పరిధిలోని విద్యానగర్ విద్యా గణపతి ఆలయంలో బుధవారం రాత్రి అయ్యప్ప స్వాములు ఆధ్వర్యంలో అయ్యప్ప మకర జ్యోతి వేడుకలు ఘనంగా జరిగాయి. వినాయక ఆలయ ప్రాంగణంలో కూడా అయ్యప్ప మకరజ్యోతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేరళలోని శబరిమలైలో ఇదే సమయాన్ని పురస్కరించుకొని శబరిమలై కొండపై ఉన్న అయ్యప్ప ఆలయంలో మకర జ్యోతి భక్తులకు దర్శనమిస్తుంది. దీనిని పురస్కరించుకుని ఇదే సమయంలో ఈ ప్రాంతంలో వందలాది కేజీల కర్పూరంతో జ్యోతులను వెలిగించి వెలిగించారు. దీనిని పురస్కరించుకొని కోట, వాకాడు, చిట్టమూరు మండలాల నుంచి వచ్చిన అయ్యప్ప భక్తులకు స్థానిక అయ్యప్ప స్వాములు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.


# గ్లోబల్ ఫెస్టివల్ పొంగల్

న్యూఢిల్లీ

ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన నాగరికతను ప్రతిబింబించే గొప్ప పండుగ పొంగల్ అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఇది ప్రపంచ స్థాయి పండుగగా మారిందని ప్రశంసించారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి ఎల్.మురుగన్ నివాసంలో జరిగిన పొంగల్ వేడుకలకు ప్రధాని మోదీ హాజరయ్యారు. ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, కె.రామ్మోహన్ నాయుడితోపాటు పలువురు అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు. ప్రధాని మోదీ గోపూజ చేశారు. స్వయంగా పొంగలి వండారు. తమిళ సంప్రదాయం కారం ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. పంటలు ఇచ్చే భూమికి, సూర్యుడికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పొంగల్ నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోందని గుర్తుచేశారు. పండుగ పరమార్థంలో రైతన్నల శ్రమ కూడా దాగి ఉందన్నారు. ప్రకృతిని కాపాడుకుంటూ ముందుకు సాగాలన్న సందేశాన్ని పొంగల్ ఇస్తోందని తెలిపారు. ప్రపంచంలో తమిళులు ఎక్కడున్నా సరే పొంగల్‌ను ఉత్సాహంగా నిర్వహించుకుంటారని, తమిళ సంస్కృతిని సుసంపన్నం చేసుకోవడంలో వారు ముందుంటారని గుర్తుచేశారు. పొంగల్ గ్లోబల్ ఫెస్టివల్‌గా మారడం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు.

**తమిళ వారసత్వం నుంచి స్ఫూర్తి పొందుతున్నాం**

"కృతజ్ఞత అనేది కేవలం మాటలకే పరిమితం కావొద్దని, నిత్య జీవితంలో అది అంతర్భాగం కావాలని పొంగల్ మనకు గుర్తుచేస్తుంది. మనం జీవించడానికి ఎన్నో ఇస్తున్న భూమాతను కాపాడుకోవడం మనందరి బాధ్యత. పొంగల్ పండుగలో భాగం కావడం గర్వంగా భావిస్తున్నా. ప్రపంచంలో ఇప్పటికీ మనుగడలో ఉన్న ప్రాచీన నాగరికతల్లో తమిళ నాగరికత, సంస్కృతి ఉన్నాయి. ఇది శతాబ్దాల జ్ఞానం, సంప్రదాయాల సమ్మేళనం. చరిత్ర నుంచి పాఠాలను స్వీకరిస్తూ భవిష్యత్తుకు దారిచూపుతున్న మహోన్నత సంస్కృతి ఇది. తమిళ వారసత్వం నుంచి స్ఫూర్తి పొందుతున్నాం. సాంస్కృతిక మూలాల ద్వారా బలోపేతం అవుతూ మున్ముందుకు సాగుతున్నాం. ప్రకృతి, కుటుంబం, సమాజం మధ్య సుహృద్భావ బంధం ఉండాలన్న పొంగల్ సందేశాన్ని మనమంతా స్వీకరిద్దాం. భవిష్యత్తు తరాల బాగు కోసం భూమి నిస్సారం కాకుండా రక్షించుకోవడం, జల సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం, వనరులను తెలివిగా, పరిమితంగా ఉపయోగించుకోవడం అత్యవసరం. ఇందులో భాగంగానే మిషన్ లైఫ్, ఏక్ పేడ్ మా కే నామ్, అమృత్ సరోవర్ వంటి పథకాలు తీసుకొచ్చాం. ఐక్యత, విశ్వాసం మన బలం. భూమిని గౌరవించుకోవడం మన సంస్కృతిలో అంతర్భాగం" అని ప్రధాని మోదీ వెల్లడించారు.



**సందడి చేసిన 'పరాశక్తి' టీమ్**

కేంద్ర మంత్రి మురుగన్ నివాసంలో జరిగిన పొంగల్ వేడుకల్లో తమిళ సినీ నటులు కూడా సందడి చేశారు. తమిళ చిత్రం 'పరాశక్తి'లో నటించిన శివకార్తికేయన్, రవి మోహన్, సంగీత దర్శకుడు జి.వి.ప్రకాశ్ కుమార్ పొంగల్ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ప్రధానమంత్రితో కలిసి పొంగల్ నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని వారు తెలిపారు. 1960వ దశకంలో తమిళనాడులో జరిగిన హిందీ వ్యతిరేక నిరసన కార్యక్రమాల ఆధారంగా పరాశక్తి చిత్రాన్ని తెరకెక్కించారు. దివంగత ప్రధానమంత్రి ఇందిరా గాంధీ పేరును ఇందులో ప్రస్తావించడం పట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.

**ప్రజలకు మోదీ పొంగల్ శుభాకాంక్షలు**

పొంగల్ సందర్భంగా ప్రధాన మోదీ తమిళం, ఆంగ్ల భాషల్లో ప్రజలకు బుధవారం లేఖ రాశారు. కష్టపడి పనిచేస్తూ మన జీవితాల్లో వెలుగులు నింపుతున్న వారికి కృతజ్ఞతలు తెలియజేసే పండుగే పొంగల్ అని పేర్కొన్నారు. దేశ ప్రజలకు పొంగల్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు సుఖ సంతోషాలు, సౌభాగ్యం, మంచి ఆరోగ్యంతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ పండుగతో వ్యవసాయం, అన్నదాతలు, గ్రామీణ, జీవితానికి బలమైన అనుబంధం ఉందన్నారు. ఈ సందర్భంగా కుటుంబాలు కలుస్తుంటాయని, ప్రజలు కష్టసుఖాలు కలబోసుకుంటారని, వారి మధ్య బంధం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ఐక్యతా స్ఫూర్తిని పొంగల్ మరింత బలోపేతం చేస్తోందన్నారు. ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన భాష అయిన తమిళం మన దేశంలో ఉన్నందుకు మనం గర్వించాలని మోదీ ఉద్ఘాటించారు.

# దాడులకు అమెరికా రెడీ!

దుబాయ్/వాషింగ్టన్/బ్యాంకాక్/న్యూఢిల్లీ

ఇరాన్‌తో వాణిజ్యంచేసే దేశాలపై పాతిక శాతం సుంకాలువేసి టారిఫ్‌ల కొరడా ఝళిపించిన ట్రంప్ సేన హఠాత్తుగా సుంకాల మాటెత్తకుండా సైన్యంతో దండెత్తబోతోందన్న వార్త సంచలనం సృష్టిస్తోంది. దీనికి బలం చేకూర్చేలా ఖతార్‌లోని అమెరికా సైనిక స్థావరం నుంచి పెద్దసంఖ్యలో బలగాలు ఇరాన్ దిశగా కదులుతున్నట్లు వార్తలొచ్చాయి.

అయితే తమ బలగాలపై ఇరాన్ దాడి చేయొచ్చనే ముందస్తు అంచనాతోనే తమ సైన్యాన్ని స్థావరం నుంచి వేరే ప్రాంతానికి తరలిస్తున్నామని, దాడి ఉద్దేశం తమకు లేదని అమెరికా అధికారి ఒకరు చెప్పారు. అయితే, ఆందోళనకారులపై కాల్పులు జరిపితే కన్నెర్ర జేస్తానని ఇప్పటికే ప్రకటించిన ట్రంప్.. ఇప్పుడు ఏకంగా తమ స్థావరం మీదనే ఇరాన్ దాడులకు దుస్సాహసం చేస్తే చూస్తూ ఊరుకోబోడని, ఇరాన్ కంటే ముందే దాడులతో విరుచుకుపడతాడని అంతర్జాతీయ యుద్ధరంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

మరోవైపు ఇరాన్‌లో ఆందోళనలు మరింత ఉధృతమయ్యాయి. తొలుత వందల్లో కన్పించిన మరణాలు ఇప్పుడు వేలల్లో తేలుతున్నాయి. అయతొల్లా అలీ ఖమేనీ ప్రభుత్వం పరిపాలనా బాధ్యతల నుంచి తప్పుకోవాలంటూ మొదలైన ఆందోళనల్లో, పోలీసులతో ఘర్షణల్లో ఇప్పటిదాకా 2,571 మంది ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారిలో 2,403 మంది ఉద్యమకారులు కాగా 147 మంది పోలీసులు ఉన్నారు. ఉద్యమంలో పాల్గొనని, అభంశుభం ఎరుగని 12 మంది చిన్నారులు, 9 మంది పౌరులు సైతం ఈ ఘర్షణల్లో చనిపోయారని అమెరికా కేంద్రంగా పనిచేసే 'ది హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్స్ న్యూస్ ఏజెన్సీ' బుధవారం ప్రకటించింది. ఉద్యమాన్ని ఉక్కు పాదంతో అణచేస్తున్న ప్రభుత్వం ఇప్పటిదాకా 18,100 మందిని నిర్బంధంలోకి తీసుకుంది.

**దీటుగా బదులిస్తాం..**

దాడులు చేస్తామని బెదిరిస్తున్న అమెరికాకు దీటుగా బదులిస్తామని ఖమేనీ ప్రభుత్వం పునరుద్ఘాటించింది.





ఈ మేరకు ఖమేనీ సలహాదారు అలీ షామ్‌ఖానీ 'ఎక్స్'లో ఒక పోస్ట్‌పెట్టారు. "గతంలో ఇరాన్ అణు స్థావరాలపై దాడులు చేశామని ప్రగల్భాలు పలికే ట్రంప్.. మేం మీ అల్ ఉదేయిద్ స్థావరంపై క్షిపణులతో దాడి చేసి వినాశనం సృష్టించిన విషయాన్ని ఎందుకు మర్చిపోతున్నారు?. ఆనాటి మా దాడి మా సంకల్పం, సామర్థ్యాలకు బలమైన నిదర్శనం" అని ఆయన వ్యాఖ్యానించారు.

**స్టార్‌లింక్ నుంచి ఉచిత ఇంటర్నెట్ సేవలు**

ఉద్యమకారులపై పోలీస్‌ల దమనకాండతో రక్తసిక్తమవుతున్న ఇరాన్‌లో వాస్తవ పరిస్థితులు ఇంటర్నెట్, ఫోన్ సేవలు నిలిచిపోవడంతో ఎప్పటికప్పుడు తెలిసే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ సంస్థ ఉచితంగా ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలు అందిస్తోందని ఉద్యమకారులు బుధవారం వెల్లడించారు. అయితే ఈ వార్తలను స్టార్‌లింక్ ఇంకా అధికారికంగా ధృవీకరించలేదు. "టెహ్రాన్ ఫోరెన్సిక్ వైద్య కేంద్రం వరండాలో వరసబెట్టి మృతదేహాలు పడి ఉన్నాయి. ఇలాంటి దారుణోదంతాలను బయటి ప్రపంచానికి తెలియజేయాలంటే కనీసం ఇంటర్నెట్ సదుపాయం ఉండాలి. ఈ విషయంలో స్టార్‌లింక్ పాత్ర కీలకం" అని ఇరాన్‌లోని మెహ్‌దీ యాహ్యానిజాద్ అన్నారు.

**ఇరాన్‌ను వీడాలన్న భారత్**

పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో ఇరాన్‌లోని తమ పౌరులు, భారతీయు లు వెంటనే దేశం వీడాలని టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం ఒక అడ్వైజరీ జారీచేసింది. ఉద్యమస్థలాల వైపు వెళ్లొద్దని, ఎంబసీ వద్ద తమ పేర్లను నమోదుచేసుకోవాలని తమ పౌరులకు రాయబార కార్యాలయం సూచించింది. మరోవైపు ఇరాన్‌కు ప్రయాణాలను వాయిదావేసుకోవాలని భారత్‌లోని పౌరులకు భారత విదేశాంగ శాఖ ఒక సూచన చేసింది.

## భారత్‌ను ఆశ్రయిస్తున్న ఇరాన్..!

అశాంతి, ఆందోళనలు ఒకవైపు.. యుద్ధం చేస్తామంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి బెదిరింపులు.. వెరసి ఇరాన్ ప్రభుత్వం కకలావికలం అవుతోంది. ఈ నేపథ్యంలో భారత్‌ను ఆశ్రయించే ప్రయత్నం చేస్తోంది. ట్రంప్‌ను ఎదుర్కొనేందుకు భారతే అండగా ఉంటుందని ఇరాన్ అధినాయకత్వం భావిస్తోంది. ఈ క్రమంలో ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చి తాజాగా భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌కు ఫోన్ చేశారు. ఈ విషయాన్ని జైశంకర్ స్వయంగా ఎక్స్ లో బుధవారం పోస్టు చేశారు. ఆ వెంటనే ఇరాన్‌లోని భారతీయులు వెంటనే ఆ దేశాన్ని వీడాలంటూ విదేశాంగ శాఖ సర్క్యులర్ జారీ చేయడం గమనార్హం..! అయితే.. తమ మధ్య జరిగిన సంభాషణ వివరాలను జైశంకర్ పంచుకోలేదు. ఇరాన్‌లో పరిస్థితులపై చర్చించినట్లు మాత్రం వెల్లడించారు. ఈ ఫోన్ కాల్ ద్వారా ఇరాన్ ఇప్పుడు భారత్ మద్ధతు కోరుతున్నట్లు స్పష్టమవుతోంది. ఇదే అంశంపై మంగళవారం కూడా మంత్రి జైశంకర్ ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్(ఐఓఆర్ఏ) సెక్రటరీ జనరల్ సంజీవ్ రంజన్‌తో సమావేశమయ్యారు. ఐఓఆర్ఏ సభ్య దేశాల మధ్య సహకారానికి సంబంధించిన కీలక రంగాలను సమీక్షించారు. ప్రభుత్వాలు, వ్యాపారాలు, విద్యాసంస్థలకు సంబంధించిన సంబంధాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించినట్లు భారత విదేశాంగ శాఖ పేర్కొంది.

## ఇరాన్‌లో భారతీయులకు హైఅలర్ట్



టెహ్రాన్/న్యూఢిల్లీ

ఇరాన్‌లో పరిస్థితులు రోజురోజుకీ దిగజారుతున్న నేపథ్యంలో భారత ప్రభుత్వం టెహ్రాన్‌లోని భారతీయులకు అలర్ట్ జారీ చేసింది. "ఇరాన్‌లో పరిస్థితులు మరింతగా దిగజారుతున్నాయి. భారతీయులు వెంటనే ఇరాన్‌ను వీడాలి. సురక్షిత దేశాలకు వెళ్లాలి. ఇరాన్‌లోని భారతీయ విద్యార్థులు, పర్యాటకులు, వ్యాపారులు వీలైనంత తర్వగా ఆ దేశం నుంచి బయట పడాలి" అని భారత విదేశాంగ శాఖ బుధవారం ఓ ప్రకటనను విడుదల చేసింది. ఈ నెల 5న జారీ చేసిన అలర్ట్ తో పోలిస్తే.. పరిస్థితులు మరింతగా దిగజారుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేసింది. నిరసనలు జరుగుతున్న ప్రదేశాలు, రద్దీ ప్రాంతాలకు వీలైనంత దూరంగా ఉండాలని సూచించింది. నిత్యం టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయ అధికారులతో టచ్‌లో ఉండాలని ఆదేశించింది. స్థానిక మీడియా ద్వారా ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ తెలుసుకోవాలని పేర్కొంది. మరోవైపు టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం కూడా ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చితో బుధవారం సాయంత్రం ఫోన్‌లో చర్చలు జరిపింది. కాగా.. ఇరాన్ అల్లర్లలో మరణాల సంఖ్య 12 వేలకు పెరిగినట్లు 'ద గార్డియన్' పత్రిక వెల్లడించింది. నిరసనకారులతోపాటు.. భద్రతాబలగాలు కూడా మృతిచెందినట్లు వివరించింది. బుధవారం సాయంత్రం 300 మృతదేహాలను టెహ్రాన్ వర్సిటీ ప్రాంగణంలో సామూహికంగా ఖననం చేస్తున్న దృశ్యాలను ప్రచురించింది. అయితే.. అమెరికాకు చెందిన మానవ హక్కుల సంస్థ మాత్రం ఇప్పటి వరకు 2,550 మరణాలు నమోదైనట్లు తెలిపింది. వీరిలో 2,403 మంది నిరసనకారులు కాగా.. మిగతా 147 మంది ఐఆర్‌జీసీ, పోలీసు బలగాలకు చెందినవారని వివరించింది.

## శబరిమలలో మకరజ్యోతి దర్శనం



తిరువనంతపురం

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమలలో మకరజ్యోతి దర్శనం ఇచ్చింది. పొన్నాంబల మేడుపై మకరజ్యోతి దర్శనమిచ్చింది. మకరజ్యోతి దర్శనానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. దాంతో శబరిమల స్వామియే శరణం అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిపోయింది. శబరిమలలో ప్రతి ఏడాది దర్శనమిచ్చే మకరజ్యోతికి ప్రత్యేకత ఉంది. ప్రతి ఏడాది సంక్రాంతి వేళ శబరిమల కొండలకు ఎదురుగా ఉన్న పొన్నాంబలమేడుపై మకరజ్యోతి దర్శనమివ్వనుంది. ఈ ఏడాది జనవరి 14న మకరజ్యోతి దర్శనం ఇవ్వనుంది. ఈరోజు సాయంత్రం 6:30 నుంచి 6:45 గంటల మధ్య మకరజ్యోతి కనిపించింది.అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు పొందడానికి ఇది అత్యంత అనుకూలమైన సమయం. మకరజ్యోతిని ప్రత్యక్షంగా చూసేందుకు లక్షలాది అయ్యప్ప భక్తులు శబరిమలలో చూసి చివరకు మకరజ్యోతిని దర్శించుకున్నారు. మరొకవైపు కోట్లాది మంది భక్తులు వివిధ మాధ్యమాల ద్వారా పరోక్షంగా వీక్షించారు.

## మరో ఇద్దరు నర్సులకు నిఫా!

కోల్‌కతా




కోల్‌కతాలో నిఫా వైరస్ కలకలం రేపుతోంది. తాజాగా మరో ఇద్దరు నర్సుల్లో నిఫా లక్షణాలు కన్పించాయి. వారిని వెంటనే బేలేఘాటా ఇన్ఫెక్షియస్ డిసీజెస్ ఆస్పత్రిలో చేర్చి పర్యవేక్షణలో ఉంచారు. వీరితోపాటు బురాద్వన్ వైద్య కళాశాల, ఆస్పత్రిలో ఓ హెల్త్ వర్కర్‌కు వైద్య చికిత్స అందిస్తున్న మరో ఇద్దరికి ఈ వైరస్ సోకినట్టు తేలింది. వారిలో ఒకరిని బుధవారం అర్ధరాత్రి హుటాహుటిన సిటీ హాస్పిటల్‌లో చేర్పించారు. మరొకరిని బుధవారం ఉదయమే బర్ధమాన్ ఆస్పత్రికి తరలించారు. వారి శాంపిళ్లలను పరీక్షల నిమిత్తం పంపినట్టు ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. మరో ఇద్దరు నర్సులు అంతకుముందే నిఫా బారిన పడటం తెలిసిందే. వారి పరిస్థితి ప్రస్తుతం చాలా ఆందోళనకరంగా ఉన్నట్టు వివరించాయి. "వారిప్పటికీ కోమాలోనే ఉన్నారు. ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నాం" అని అధికారులు వెల్లడించారు. అంతేగాక ఈ నర్సులతో కలిసి వైద్య సేవలందించిన ఓ రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్‌లోనూ నిఫా లక్షణాలు కన్పించడం కలకలం రేపుతోంది. ఆయనను ఐసోలేషన్‌లో ఉంచి పరీక్షిస్తున్నారు. తొలి దఫా పరీక్షల ఫలితాలైతే నెగెటివ్‌గా వచ్చినట్టు వైద్యులు తెలిపారు.

## బిజినెస్

### 44.89 లక్షల పీవీల టోకు విక్రయాలు



వాహన కంపెనీల నుంచి డీలర్లకు ప్రయాణికుల వాహ న (పీవీ-కార్లు, జీపులు, వ్యాన్లు) సరఫరాలు 2025 లో 44,89, 717కు చేరా యని తయారీదార్ల సమాఖ్య సియామ్ మంగళవారం వెల్లడించింది. 2024లో సరఫరా అయిన 42,74, 793 వాహనాల కంటే ఇవి 5% ఎక్కువ. జీఎస్టీ రేట్లు తగ్గడం, పండగ సీజన్‌లో బలమైన అమ్మకాల వల్ల, ఒక క్యాలెండర్ ఏడాదిలో 2025 రికార్డు సృష్టించిందని పేర్కొంది. 'భారతీయ వాహన పరిశ్రమకు గత ఏడాది మైలురాయిగా నిలిచింది. తొలి అర్ధ భాగంలో స్తబ్దుగా కనిపించిన పరిశ్రమ, సరఫరా సవాళ్లను ఎదుర్కొంది. ఆదాయపు పన్ను ఉపశమనం, రెపో రేటు కోతలు, జీఎస్టీ 2.0 వంటి బహుళ నిర్మాణాత్మక సంస్కరణలతో .. వాహనాలకు సానుకూల గిరాకీ వాతావరణం ఏర్పడింద'ని సియామ్ ప్రెసిడెంట్ శైలేష్ చంద్ర వెల్లడించారు. స్థిరమైన స్థూల ఆర్థిక పరిస్థితులు, అందుబాటు ధరలు, విధాన మద్దతుతో 2026లో కూడా పరిశ్రమ సానుకూల ధోరణిలో పయనించే అవకాశం ఉందని అంచనా వేశారు.

### వినియోగదారులకు క్షమాపణలు తెలిపిన నెస్లె సిఇఒ



30కి పైగా దేశాలు కొన్ని బ్యాచ్‌ల శిశు పోషకాహార ఉత్పత్తులను వెనక్కిపంపడంపై నెస్లె సిఇఒ పిలిప్ నవ్రాటిల్ వినియోగదారులకు క్షమాపణలు తెలిపారు. పరిస్థితిని వివరించే ముందు, తల్లిదండ్రులు, శిశు సంరక్షకులు మరియు వినియోగదారులకు కలిగించిన ఆందోళన, అంతరాయానికి క్షమాపణలు కోరుతున్నాను అని కంపెనీ వీడియోలో నవ్రాటిల్ పేర్కొన్నారు. వెనక్కి పంపిన ఉత్పత్తులను ఇప్పుడు ప్రకటించనున్నట్లు తెలిపారు. వాంతులు, వికారానికి కారణమయ్యే విషపూరిత రసాయనాలు ఉన్నందున శిశు ఉత్పత్తులను పలు యూరోపియన్ యూనియన్ దేశాలు, ఆస్ట్రేలియా,బ్రెజిల్, చైనా, మెక్సికో మరియు దక్షిణాఫ్రికా సహా సుమారు 37 దేశాలు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా వెనక్కి పంపిన ఉత్తత్తులను భారతదేశంలో దిగుమతి చేసుకోవడం లేదా విక్రయించడం లేదని నెస్లె స్పష్టం చేసింది. ప్రతి ఉత్పత్తిని స్థానికంగా తయారు చేస్తామని పేర్కొంది

### రష్యా ఇంధన దిగుమతుల్లో మూడో స్థానానికి భారత్

రష్యా నుంచి శిలాజ ఇంధనాల కొనుగోలుదార్లలో భారత్ మూడో స్థానానికి పరిమితమైంది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో పాటు ప్రభుత్వ చమురు రిఫైనరీలు, రష్యా నుంచి దిగుమతులు తగ్గించడం ఇందుకు నేపథ్యమని మేధో సంస్థ సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్(సీఆర్ఈఏ) పేర్కొంది. డిసెంబరులో భారత్ మొత్తం మీద 2.3 బిలియన్ యూరోల (సుమారు రూ.24,150 కోట్లు) విలువైన ముడిచమురు ఉత్పత్తులను దిగుమతి చేసుకుంది. నవంబరు దిగుమతులు 3.3 బి. యూరోలు కావడం గమనార్హం. 2.6 బి. యూరోల విలువైన రష్యా ముడిచమురు కొనుగోళ్లతో, తుర్కియే రెండో స్థానాన్ని భర్తీ చేసింది. రష్యా చమురు కొనుగోలులో చైనా అగ్రగామిగా కొనసాగుతోంది. రష్యా అగ్రగామి 5 సంస్థలకు వచ్చిన ఎగుమతి ఆదాయాల్లో, చైనా వాటా 48% (6 బిలియన్ యూరోలు) కావడం గమనార్హం. రష్యా నుంచి భారత్ కొనుగోళ్లలో చమురు వాటా 78 శాతంగా ఉంటోంది. దీని విలువ 1.8 బి. యూరోలు(దాదాపు రూ.18,900 కోట్లు). తర్వాతి స్థానాల్లో బొగ్గు(424 మి. యూరోలు), చమురు ఉత్పత్తులు (82 మి. యూరోలు) ఉన్నాయి.

# రూ. 4 లక్షల కోట్లకు దేశ ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు

2025లో మనదేశ ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు రూ.4 లక్షల కోట్ల మార్కును దాటాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్ మరియు ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ మంగళవారం తెలిపారు. ఈ ఏడాది నాలుగు సెమీకండక్టర్ తయారీ ప్లాంట్లు ఉత్పత్తిని ప్రారంభించడం ద్వారా ఇవి మరింత పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. దీనికి సంబంధించి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో దీని గురించి పోస్ట్ చేసిన మంత్రి, ఎగుమతులు పెరగడంతో పెద్ద ఎత్తున ఉద్యోగాలను సృష్టి జరిగిందని, విదేశీ మారక ద్రవ్య ఆదాయాన్ని పెంచిందని అన్నారు. 2025లో ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు రూ.4 లక్షల కోట్లు దాటాయి. ఉద్యోగాలను, విదేశీ మారక ద్రవ్యాన్ని తీసుకువచ్చాయి. నాలుగు సెమీకండక్టర్ ప్లాంట్లు వాణిజ్య ఉత్పత్తిలోకి రావడంతో 2026లో కూడా ఇదే ఊపు కొనసాగుతుందని వెల్లడించారు. అధికారిక అంచనాల ప్రకారం, 2024-25లో దాదాపు రూ.11.3 లక్షల కోట్ల విలువైన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి జరిగింది. ఇందులో ఎగుమతుల విలువ దాదాపు రూ.3.3 లక్షల కోట్లుగా ఉంది. ఈ రంగం ప్రస్తుతం 25 లక్షల మందికి పైగా ఉపాధి కల్పిస్తోంది. దేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీలో ఎక్కువ భాగం మొబైల్ ఫోన్లే ఉన్నాయని పరిశ్రమ వర్గాలు పేరొన్నాయి. గతేడాది మన్దేశం నుంచి ఐఫోన్ ఎగుమతులు రూ. 2.03 లక్షల కోట్లకు చేరుకున్నాయని, ఇది అంతకుముందు 2024లో నమోదైన



రూ. 1.1 లక్షల కోట్ల కంటే దాదాపు రెట్టింపు అని మంత్రి పోస్ట్‌లో పేర్కొన్నారు. భారత సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దేశంలో మొబైల్ ఫోన్ ఉత్పత్తి 75 బిలియన్ డాలర్ల(రూ. 6.77 లక్షల కోట్ల)కు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు తన నివేదికలో ప్రస్తావించింది. వీటిలో 30 బిలియన్ డాలర్ల(రూ. 2.70 లక్షల కోట్ల) ఎగుమతులు ఉన్నాయి.

## భారత జీడీపీ వృద్ధి అంచనాలను అప్‌గ్రేడ్ చేసిన ప్రపంచ బ్యాంకు

వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భారత వృద్ధి అంచనాలను అప్‌గ్రేడ్ చేస్తున్నట్టు ప్రపంచ బ్యాంకు వెల్లడించింది. గతేడాది అక్టోబర్‌లో అంచనా వేసిన 6.3 శాతంగా అంచనా వేసింది. ప్రస్తుతం దీన్ని 6.5 శాతానికి సవరిస్తున్నట్టు ప్రపంచ బ్యాంకు మంగళవారం ప్రకటనలో తెలిపింది. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థికవ్యవస్థలలో భారత్ అత్యంత వేగవంతమైన వృద్ధి రేటును కొనసాగిస్తుంది. అమెరికాకు పంపే కొన్ని ఎగుమతులపై అధిక సుంకాలు ఉన్నప్పటికీ, ఇది భారత వస్తువుల ఎగుమతుల్లో దాదాపు 12 శాతం వాటాయే ఉంది. ప్రధానంగా దేశీయ డిమాండ్‌లో బలమైన ఊపు, గతంలో ఊహించిన దానికంటే అధిక స్థిరమైన ఎగుమతుల ద్వారా ప్రతికూల ప్రభావాలను భారత్ అధిగమిస్తుందని ప్రపంచ బ్యాంకు తన తాజా గ్లోబల్ ఎకనామిక్ ప్రాస్పెక్ట్స్ నివేదికలో పేర్కొంది. ఇదే సమయంలో ప్రపంచ వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గితే భారత వృద్ధి అంచనా మరింత మెరుగుపడుతుందని ప్రపంచ బ్యాంకు చెబుతోంది. కొన్ని వాణిజ్య సమస్యలకు పరిష్కారం లభించడం, అమెరికా సుంకాలను పాక్షికంగా ఉపసంహరించుకుంటే, భారత ఎగుమతులు ఊహించిన




దానికంటే వేగంగా పెరగవచ్చు. వాణిజ్య అడ్డంకులను తగ్గించడానికి దేశాల మధ్య చర్చలు మరింత విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో కూడా సహాయపడతాయి. తద్వారా వ్యాపార, వినియోగదారుల విశ్వాసం పెరుగుతుంది, దీనివల్ల ఆర్థిక వ్యవస్థలో అధిక వ్యయం, అధిక పెట్టుబడులకు ఆస్కారం ఉంటుందని ప్రపంచ బ్యాంకు వెల్లడించింది.

# కేఎల్ రాహుల్ సెంచరీ..

రాజ్‌కోట్ వేదికగా న్యూజిలాండ్‌తో జరగుతున్న రెండో వన్డేలో టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. 120 పరుగులకే నాలుగు కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును రాహుల్ తన సెంచరీతో ఆదుకున్నాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ శుభారంభం ఇచ్చారు. తొలి వికెట్‌కు వీరిద్దరూ 70 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. రోహిత్(24) ఔటయ్యాక గిల్(56), శ్రేయస్ అయ్యర్(8), విరాట్ కోహ్లి(23) వెంటవెంటనే పెవిలియన్‌కు చేరారు. ఈ క్రమంలో రాహుల్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా(27)తో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. జడేజా ఔటైనప్పటికి రాహుల్ మాత్రం తన ఏకాగ్రతను కోల్పోలేదు. ఆచితూచి ఆడుతూ 87 బంతుల్లో తన ఎనిమిదివ వన్డే సెంచరీ మార్క్‌ను కేఎల్ అందుకున్నాడు. ఫలితంగా భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 284 పరుగులు చేసింది. మొత్తంగా రాహుల్ 92 బంతులు ఎదుర్కొని 11 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 112 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. న్యూజిలాండ్ బౌలర్లలో క్రిస్టేన్ క్లార్క్ మూడు వికెట్లు పడగొట్టగా.. జేమీసన్, పౌల్క్చ, బ్రెస్‌వెల్ తలా వికెట్ సాధించారు.




# పాకిస్థాన్‌తో మూడు టీ20 మ్యాచ్‌లు ఆడనున్న ఆస్ట్రేలియా

**లాహోర్:** వచ్చే నెలలో ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ జరగనున్న విషయం తెలిసిందే. అయితే ఆ టోర్నీ భారత్, శ్రీలంక వేదికగా జరనున్నది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా జట్టు పాకిస్థాన్(ూఌఖజూఌఖూ)లో పర్యటించనున్నది. వరల్డ్‌కప్ ప్రిపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్‌తో మూడు టీ20 మ్యాచ్‌లను ఆస్ట్రేలియా ఆడనున్నది. లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో జనవరి 29, 31, ఫిబ్రవరి ఒకటో తేదీన ఆ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. అయితే ఆస్ట్రేలియా తన వరల్డ్‌కప్ మ్యాచ్‌లను ఇండియాలో ఆడనున్నది. ఇక పాకిస్థాన్ తన మ్యాచ్‌లన్నీ శ్రీలంక వేదికగా ఆడనున్నది. ఏప్రిల్ 2022లో చివరిసారి ఆస్ట్రేలియా జట్టు పాకిస్థాన్‌లో పర్యటించింది. జనవరి 28వ తేదీన ఆస్ట్రేలియా జట్టు పాకిస్థాన్‌కు చేరుకోనున్నది. గత ఏడాది చాంపియన్స్ ట్రోఫీలో కొన్ని మ్యాచ్‌లను పాకిస్థాన్ వేదికగా ఆస్ట్రేలియా ఆడింది. ఆసీస్‌తో జరిగే సిరీస్‌కు చెందిన జట్టును పాకిస్థాన్ త్వరలో ప్రకటించనున్నది. పాక్ కోచ్ మైక్ హెస్సాన్, కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా ఈ అంశంపై భేటీకానున్నారు.




## స్పోర్ట్స్

### ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్.. టాప్ ప్లేస్‌లో కోహ్లీ



**దుబాయ్:** ఇండియన్ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(ఎఌతీఖ్ ఖశీష్ట్రశ్రీఱ).. వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేస్ కొట్టేశాడు. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో హాఫ్ సెంచరీ చేసిన కోహ్లీ తన ర్యాంక్‌ను మెరుగుపరుచుకున్నాడు. 37 ఏళ్ల కోహ్లీ .. 2021 జూలై తర్వాత మళ్లీ వన్డే ర్యాంకింగ్స్‌లో తొలి స్థానాన్ని ఆక్రమించుకున్నాడు. మాజీ కెప్టెన్ రోహిత్ వర్మ వన్డే బ్యాటింగ్‌లో మూడవ స్థానానికి పడిపోయాడు. కోహ్లీ ఫస్ట్ వన్డేలో కివీస్‌పై 93 రన్స్ స్కోరు చేశాడు. దీంతో అతను వన్డేల్లో అత్యధిక రన్స్ చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. ఫస్ట్ లో సచిన్ టెండూల్కర్ ఉన్నాడు. కోహ్లీ తన చివరి అయిదు ఇన్నింగ్స్‌లో అద్భుతమైన బ్యాటింగ్‌ను ప్రదర్శించాడు. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో 74, 135, 102 స్కోర్ చేశాడు. ఇక సఫారీలతో ఓ మ్యాచ్‌లో 65, కివీస్‌తో ఫస్ట్ మ్యాచ్‌లో 93 స్కోరు చేశాడు. అక్టోబర్ 2013లో కోహ్లీ తొలిసారి వన్డే ర్యాంకింగ్స్‌లో నెంబర్ వన్ స్థానంలో నిలిచాడు. ఇక ఆ పొజిషన్‌లో మొత్తం 11 సార్లు అతను టాప్ ప్లేస్‌లో నిలిచాడు. కోహ్లీ తన కెరీర్‌లో 825 రోజుల పాటు వన్డే టాప్ బ్యాటర్‌గా నిలిచాడు. శుభమన్ గిల్ అయిదవ స్థానంలో, శ్రేయాస్ అయ్యర్ టాప్ 10లో ఉన్నాడు.



# లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో అల్లు అర్జున్?

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, కోలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో ఒక భారీ పాన్ ఇండియా చిత్రం రాబోతుందని వార్తలు వైరలవుతున్న విషయం తెలిసిందే. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు వినిపిస్తుండగా.. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి నేడు చిత్రయూనిట్ అప్‌డేట్ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించబోతున్నట్లు సమాచారం. అల్లు అర్జున్ కెరీర్‌లో 23వ చిత్రంగా ఈ సినిమా రాబోతుండగా.. అప్‌డేట్ ఎప్పుడూ వస్తుందా అని అభిమానులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో వచ్చిన 'పుష్ప' సిరీస్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడంతో, ఈ కొత్త కాంబినేషన్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ముఖ్యంగా లోకేష్ కనగరాజ్ సినిమాలకు ఉండే ప్రత్యేకమైన 'హజఖ' (లోకేష్ సినిమాటిక్ యూనివర్స్) క్రేజ్ దృష్ట్యా, అల్లు అర్జున్ సినిమా కూడా అందులో భాగమవుతుందా లేదా అనేది అభిమానుల్లో పెద్ద చర్చకు దారితీసింది. ఈ చిత్రానికి సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతాన్ని అందించబోతున్నట్లు సమాచారం. దీనిపై మరికొన్ని గంటల్లో క్లారిటీ రాబోతుంది. సినిమాల విషయానికి వస్తే అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో ఒక భారీ సైన్స్ ఫిక్షన్ మూవీ చేస్తున్నారు. ఆ సినిమా పనులన్నీ పూర్తయిన తర్వాత, 2026 జూన్ లేదా జూలై నెలలో లోకేష్ కనగరాజ్ ప్రాజెక్ట్ సెట్స్ మీదకు వెళ్లే అవకాశం ఉంది. ఈ సినిమా కోసం లోకేష్ కనగరాజ్ దాదాపు రూ.75 కోట్ల మేర భారీ పారితోషికాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఫిల్మ్ నగర్ టాక్ నడుస్తుంది. ఇది కేవలం యాక్షన్ డ్రామా మాత్రమే కాకుండా ఒక సరికొత్త కాన్సెప్ట్‌తో కూడిన హై-వోల్టేజ్ ఎంటర్‌టైనర్ అని ఇందులో బన్నీ మేకోవర్ మునుపెన్నడూ చూడని విధంగా ఉంటుందని తెలుస్తోంది.

# ఒక్క సీన్‌తో వైరల్.. 'టాక్సిక్' బ్యూటీ ఇన్‌స్టా డిలీట్




కన్నడ స్టార్ హీరో యశ్ కొత్త సినిమా టాక్సిక్ టీజర్ పాన్ ఇండియా రేంజ్‌లో హీట్ పెంచుతుంది. టీజర్‌లో ఉన్న ఇంటిమేట్ సీన్‌పై మహిళా సంఘాలు తీవ్రమైన అభ్యంతరం తెలిపాయి. యశ్‌తో పాటు బోల్డ్ సీన్‌లో కనిపించిన బీట్రీజ్ టోఫెన్ బాఖ్ (దీమ్ఫ్‌తీఅఓ ఋబటవఅఋఎష్ట్ర) తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను తొలగించింది. తన ఇంటిమేట్ సీన్స్‌పై వివాదాలు రావడం వల్లనే ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మూవీని దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. టాక్సిక్ టీజర్‌లో చాలా బోల్డ్‌గా నటించిన తర్వాత ఆమె గురించి తెలుసుకోవాలని నెటిజన్లు పోటీపడ్డారు. ఈ క్రమంలో దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ ఆమె వివరాలు షేర్ చేశారు. దీంతో ఆమె పేరు బీట్రీజ్ బాఖ్ అని పంచుకున్నారు. హాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమెకు ఇదే ఫస్ట్ ఇండియన్ సినిమా... దీంతో ఆమెకు భారీగా ఫాలోవర్స్ పెరిగారు. జనవరి 13 వరకు ఆమె ఖాతా యాక్టివ్‌గానే ఉంది. కానీ, సెడెన్‌గా ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ఖాతా కనిపించకపోవడంతో నెటిజన్లు ఈ విషయాన్ని షేర్ చేస్తున్నారు.

# ఓటీటీలోకి వచ్చేసిన 'దండోరా'.. స్ట్రీమింగ్ ఎక్కడంటే.!



తెలంగాణ పల్లెటూరి నేపథ్యం, కుల వివక్ష వంటి సున్నితమైన సామాజిక అంశంతో తెరకెక్కిన 'దండోరా' చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమాపై, విడుదలకి ముందు నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తిని పెంచాయి. అయితే థియేటర్‌లలో అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం నేటి నుంచి తెలుగుతో పాటు తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించగా.. మురళీకాంత్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తెలంగాణలోని తుళ్లూరు అనే గ్రామం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఆ ఊరిలో కుల వివక్ష వేళ్లూనుకుపోయి ఉంటుంది. ఎంతలా అంటే, తక్కువ కులానికి చెందిన వారు మరణిస్తే వారి అంత్యక్రియలు కూడా ఊరికి దూరంగా, ఎవరికీ కనిపించని చోట నిర్వహించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అగ్ర కులానికి చెందిన రైతు శివాజీ (శివాజీ) హఠాత్తుగా మరణిస్తాడు. అయితే కొన్ని కారణాల వల్ల ఆయన శవాన్ని అగ్రకుల స్మశాన వాటికలో దహనం చేయడానికి వీల్లేదని ఆ కుల పెద్దలు అడ్డుతగులుతారు. దీంతో తన తండ్రికి గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించాలని కొడుకు విష్ణు (నందు), కూతురు సుజాత (మనికా చిక్కాల), ఊరి సర్పంచ్ (నవదీప్) కలిసి పోరాటం మొదలుపెడతారు. అయితే సొంత కులమే శివాజీని ఎందుకు వెలివేసింది? తక్కువ కులానికి చెందిన రవి (రవికృష్ణ) హత్యకు, ఈ కుల రాజకీయాలకు సంబంధం ఏంటి? వేశ్య శ్రీలత (బిందుమాధవి) పాత్ర శివాజీ జీవితాన్ని ఎలా మార్చింది? చివరికి శివాజీ అంత్యక్రియలు సజావుగా సాగాయా లేదా? అనేదే మిగతా కథ.




# 'బాహుబలి 2' రికార్డు బద్దలు.. నార్త్ అమెరికాలో 'ధురంధర్' సరికొత్త చరిత్ర!

బాలీవుడ్ సినిమా ధురంధర్ విడుదలై నెల దాటుతున్న ఇంకా హౌస్‌ఫుల్ కలెక్షన్స్‌తో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రూ.1300 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం తాజాగా మరో రికార్డును అందుకుంది. గత 9 ఏండ్లుగా చెక్కుచెదరకుండా ఉన్న ఎస్.ఎస్. రాజమౌళి 'బాహుబలి 2' రికార్డును ధురంధర్ తాజాగా అధిగమించింది. నార్త్ అమెరికాలో ఇప్పటివరకు అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ సినిమాగా 20.7 మిలియన్ డాలర్లతో 'బాహుబలి 2' అగ్రస్థానంలో ఉండగా.. ఇప్పుడు 'ధురంధర్' 21 మిలియన్ డాలర్ల మార్కును దాటి అగ్రపీఠాన్ని కైవసం చేసుకుంది. ఈ క్రమంలో కల్కి 2898 ఏడీ (18.5మి), పఠాన్ (17.5మి), జవాన్ (15.6మి) వంటి భారీ చిత్రాలను ఇది వెనక్కి నెట్టింది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సినిమాల సందడి నెలకొన్నప్పటికీ, ఉత్తరాదిలో ఈ సినిమా ప్రభంజనం ఏమాత్రం తగ్గలేదు. ఇండియన్ బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఇప్పటివరకు రూ. 863 కోట్ల నెట్ వసూళ్లు రాబట్టినట్లు ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. గత ఐదు రోజుల్లోనే దాదాపు రూ. 22 కోట్లకు పైగా వసూళ్లు రావడం ఈ సినిమా సత్తాను చాటుతోంది. సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, ఆర్. మాధవన్ వంటి హేమాహేమీలు నటించిన ఈ చిత్రం అటు ఆస్ట్రేలియా మార్కెట్‌లోనూ సత్తా చాటుతోంది. వచ్చే వారం 'బోర్డర్ 2' విడుదలయ్యే వరకు ఈ జోరు ఇలాగే కొనసాగే అవకాశం కనిపిస్తోంది.



# బాలీవుడ్ పీఆర్ కల్చర్‌పై తాప్సీ ఆసక్తికర వ్యాఖ్యలు

"హిందీ చిత్ర పరిశ్రమలో ప్రతి దానికీ డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది. గత రెండేళ్లలో బాలీవుడ్‌లో పీఆర్ (పబ్లిక్ రిలేషన్స్) వ్యూహాలు పూర్తిగా మారిపోయాయి. ఒకప్పుడు పీఆర్ అంటే మన గురించి, మన సినిమాల గురించి మంచి మాటలు ప్రచారం చేయడం. ఇప్పుడు ప్రమోషన్ అనేది ఇతరులను తక్కువగా చూపించే స్థాయికి వెళ్లింది. ఇతరులను కిందికి లాగడానికి కూడా డబ్బులు ఖర్చు చేస్తున్నారు. మన ప్రతిభను కూడా డబ్బుతోనే ముడిపెడుతున్నారు" అని హీరోయిన్ తాప్సీ పేర్కొన్నారు. ఏ విషయం గురించి అయినా నిర్మొహమాటంగా మాట్లాడే తాప్సీ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పీఆర్ వ్యవస్థ గురించి మాట్లాడారు. "నేను నా పనులతో చాలా బిజీగా ఉన్నాను. రెండేళ్లుగా వర్క్‌లో స్పీడ్ తగ్గించాను. ఏడాదిన్నర నుంచి ఇండస్ట్రీలోని పీఆర్ వ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయి. ఇక్కడ ప్రతి దానికి డబ్బు చెల్లించాలని గ్రహించాను. ప్రతిభను కూడా డబ్బుతోనే ముడిపెడతారు. మీ విజయం వేరొకరి వైఫల్యంపై ఆధారపడి ఉంటుందనేలా కొత్త వెర్షన్స్ సృష్టించారు. కానీ, నా మనస్తత్వం పూర్తి భిన్నమైనది. మన పనే మన గురించి చెప్పాలనుకుంటాను. అందుకే ఇలాంటి వాటి కోసం డబ్బులు ఖర్చు చేయను. నా ప్రయాణాలు, నా కోసం, నా కుటుంబంపై, నాకు దగ్గరైన వాళ్లపై ఖర్చు చేయడానికే ఇష్టపడతాను. నన్ను ప్రశంసిస్తూ ఆర్టికల్స్ రాయడానికి, నన్ను పొగడడం కోసం మాత్రమే సోషల్ మీడియా ఖాతాలకు వేలల్లో చెల్లించడానికి నా దగ్గర అంత డబ్బు లేదు" అని స్పష్టం

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com